ఎల్టీటీఇ ప్రభాకరన్ పై తమిళనాడు ప్రభుత్వ వైఖరి స్పష్టం చేయాలి

- యాంటీ టెర్రరిజం ఫ్రంట్ చైర్మన్ మణిందర్ సింగ్ జీత్ బిట్టా

విశాలాంధ్ర - తిరుపతి : ఎల్టిటిఇ చీఫ్ ప్రభాకరన్ పై వస్తున్న వార్తలపై తమిళనాడు ప్రభుత్వం తన వైఖరి ఏమిటో స్పష్టం చేయాలని ఆల్ ఇండియా యాంటీ టెర్రరిజం ఫ్రంట్ చైర్మన్ మణీందర్ సింగ్ జీత్ బిట్టా డిమాండ్ చేశారు. మంగళవారం తిరుమలలోని రాధేయం అతిథి గృహంలో ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభాకరన్ గురించి వార్త మొదటిసారి వింటున్నాననీ, ఢిల్లీ వరకూ ఈ వార్త ఇంకా చేరలేదన్నారు. ముందు దీనిపైన తమిళనాడు ప్రభుత్వం తన స్టాండ్ ఏమిటో క్లియర్‌గా చేప్పాలని కోరారు. వాళ్లు ప్రభాకరన్ వారసులుగా ఉండాలి అనుకుంటున్నారా లేదా తీవ్రవాదిని తీవ్రవాదిగానే చూడాలనుకుంటున్నారో చెప్పాలన్నారు. రాజీవ్ హత్య కేసులో దోషులను విడిచి పెట్టేశారనీ, అది కూడా కరెక్ట్ కాదనీ, ఉగ్రవాదులు, తీవ్రవాదులు ఎన్నేళ్లు శిక్ష అనుభవించినా వాళ్ల భావజాలంలో మార్పు రాదన్నారు. నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత దేశంలో టెర్రరిజం తగ్గుముఖం పట్టిందన్నారు. టర్కీ పాలకులు పాకిస్తాన్ కు అనుకూలంగా ఉన్నా ఆపద సమయంలో ఇండియా మానవత్వంతో టర్కీని ఆదుకుంటోందన్నారు. ఏపీలో జగన్ ప్రభుత్వం మంచి పరిపాలన అందిస్తోందనీ, విశాఖను రాజధానిగా నిర్ణయించడం మంచి పరిణామం అన్నారు. ఏపీ ప్రభుత్వం పేదలకు అందిస్తున్న సంక్షేమ పథకాలు దేశానికి ఆదర్శంగా నిలుస్తున్నాయన్నారు. నార్కో టెర్రరిజాన్ని అంతమొందించాలంటే విద్యార్థులకు మంచి విద్యను అందించాలని అభిప్రాయపడ్డారు.

విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ ఏర్పాటు

విశాలాంధ్ర - తిరుపతి : రాబోయే వేసవిని దృష్టిలో ఉంచుకొని విద్యుత్ సరఫరాకు అంతరాయం లేకుండా గూడూరు పట్టణంలోని బనికిసాహెబ్ పేట రామాలయం వీధిలో విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ ను మంగళవారం ఆ శాఖ అధికారులు ఏర్పాటుచేశారు. విద్యుత్ వినియోగదారులకు అసౌకర్యం కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టినట్లు అధికారులు తెలిపారు. దీంతో బనికి సాహెబ్ పేట ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా విద్యుత్ శాఖ డివిజనల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎల్. ప్రసాద్ మాట్లాడుతూ రాబోయే వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని, విద్యుత్ వినియోగదారులకు లో వోల్టేజ్ ఇబ్బంది కలగకుండా, బనిగి సాహెబ్ పేట ఏరియాలో 100 కెవి విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ను ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈ జే. ఏడుకొండలు, లైన్ ఇన్స్పెక్టర్లు నరసయ్య, శ్రీధర్ రాజు, లైన్మెన్ పి. వెంకటేశ్వర్లు విద్యుత్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

వైభవం పంచమూర్తుల పురవిహారం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వర ఆలయంలో మహాశివరాత్రి వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా స్వామి వారి ధ్వజారోహణం పురస్కరించుకుని మంగళవారం ఉదయం పంచమూర్తులు పురవిహారం వైభవంగా జరిగింది. ఆలయంలోని అలంకార మండపం వద్ద పరమేశ్వరుడు, గంగాభవానీ, పార్వతీదేవి ఉత్సవమూర్తులను దివ్యాభరణాలతో అలంకరించారు. పార్వతీ పరమేశ్వరులు దేదీప్యమానంగా దర్శనమిచ్చారు. ఇక శ్రీవల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యస్వామి, వినాయకుడు, చండికేశ్వరుడు, భక్తకన్నప్ప ఉత్సవమూర్తులను కూడా విశేషంగా అలంకరించారు. వేదపండితుల మంత్రోచ్ఛరణల మధ్య పంచమూర్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పార్వతీ పరమేశ్వరులు వెండి అంబారీపై... వినాయకుడు మూషిక వాహనం, శ్రీవల్లీ, దేవసేన సమేత సుబ్రహ్మణ్యస్వామి, భక్తకన్నప్ప, చండికేశ్వరుడు చప్పరాలపై అధిష్టించి పురవిహారానికి బయలుదేరారు. ఈ ఊరేగింపు రాజగోపురం గుండా సాగి మాడవీధుల్లోకి ప్రవేశించింది. దివ్యాభరణాలతో పురవీధుల్లో ఊరేగుతున్న గంగాభవానీ సమేత శ్రీకాళహస్తీశ్వరుడు, జ్ఞాన ప్రసూనాంబ అమ్మవారిని తిలకించడానికి భక్తులు పెద్ద సంఖ్యలో బారులు తీరారు. కర్పూర హారతులు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఇక భక్తకన్నప్ప, వినాయకుడు, చండికేశ్వరుడు, శ్రీవల్లీ, దేవసేన సమేత సుబ్రహ్మణ్యస్వామి వీరిని అనుసరించారు. పంచమూర్తుల పురవిహారం సందర్భంగా పురవీధుల్లో వివిధ కళారూపాలు ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు, ఆలయ కార్యనిర్వహణాధికారి కేవీ సాగర్ బాబు, డిప్యూటీ ఈవో ఎస్ ఆర్ కృష్ణారెడ్డి, ధర్మకర్తల మండలి సభ్యులు, ప్రత్యేక ఆహ్వానితులు, అధికారులు పాల్గొన్నారు.

బ్రహ్మోత్సవాలలో నేడు

శ్రీకాళహస్తీశ్వర ఆలయంలో మహాశివరాత్రి వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా మూడవ రోజైన బుధవారం రాత్రి శ్రీకాళహస్తీశ్వరుడు భూత వాహనం పైనా... జ్ఞాన ప్రసూనాంబ అమ్మవారు శుక వాహనం పైనా పురవిహారం చేయనున్నారు. పరమేశ్వరుడు భూత గణాధిపత్యం చెలాయిస్తూ భూత వాహనంపై ఊరేగుతారు. జ్ఞాన ప్రసూనాంబ అమ్మవారు తన సుకుమార తనానికి చిహ్నంగా చిలుక వాహనం అధిరోహించి పురవీధుల్లో విహరిస్తారు. ఇక ఉదయం పరమేశ్వరుడు సూర్యప్రభ వాహనం, పార్వతీదేవి అమ్మవారు చప్పరంపై ఊరేగనున్నారు.

నేడు భూత రాత్రి

మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలలో భాగంగా ముక్కంటి ఆలయంలో మూడవ రోజైన బుధవారం రెండవ తిరునాళ్లు, భూతరాత్రి నిర్వహిస్తారు. భూతరాత్రి అంటే క్షీర సాగర మధనంలో భాగస్వామి అయిన భూత గణాలు శివ సాన్నిధ్యంలో ధ్వజాన్ని ఎగుర వేసే రాత్రి. ఇక దేవతాగణాలు క్షీర సాగర మధనంలో భాగంగా రెండవ రోజున శివ సాన్నిధ్యంలో ధ్వజాన్ని ఎగుర వేసే రాత్రిని దేవరాత్రిగా పిలుస్తారు.

బ్రహ్మోత్సవాలకు విద్యుత్ సమస్య లేకుండా చూడాలి

-విద్యుత్ శాఖ సీఎండీ సంతోష్ రావు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వర ఆలయంలో మహాశివరాత్రి వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా విద్యుత్ సమస్య లేకుండా చూడాలని ఆ సంస్థ చీఫ్ మేనేజింగ్ డైరెక్టరు సంతోష్ రావు ఆదేశించారు. బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రికను మంగళవారం ముక్కంటి ఆలయ అధికారులు ఆయనకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన విద్యుత్ శాఖ అధికారులకు పలు సూచనలు చేశారు. ఎంతో భక్తిశ్రద్ధలతో ప్రారంభం చేసిన శ్రీకాళహస్తి మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలకు విద్యుత్ శాఖలోని ప్రతి ఒక్కరూ అత్యధిక జాగ్రత్తతో తమ విధులను నిర్వర్తించాలన్నారు. ముక్కంటి ఆలయం వారు ఏర్పాటు చేసిన విద్యుత్ దీప అలంకరణలకు కావలసినటువంటి అధిక లోడు కలిగినటువంటి ట్రాన్స్ఫార్మర్లను తక్షణమే అందుబాటులోకి తెచ్చుకొని... నిరంతరాయ విద్యుత్ సరఫరాను చేయాలని ఆదేశించారు. అవసరం మేరకు అదనపు సిబ్బందిని అందుబాటులో ఉంచుకొని ఈ మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను దిగ్విజయం చేయాలని కోరారు. అదేవిధంగా శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బియ్యపుమధుసూదనరెడ్డి ఈనెల 18 వ తేది మహాశివరాత్రి, 19వ తేదిన రథోత్సవము, 20వ తేదీన కళ్యాణోత్సవము పర్వదినాలలో తీసుకోవలసిన జాగ్రత్తల గురించి విద్యుత్ శాఖ వారికి తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అసిస్టెంట్ ఇంజనీర్ మురళి, విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వాసురెడ్డి, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సతీష్ బాబు, అకౌంట్ ఆఫీసరు నాగేశ్వరరావు పాల్గొన్నారు.

వైభవంగా శ్రీ భూ సమేత కల్యాణ వేంకటేశ్వరుస్వామి స్నపన తిరుమంజనం

విశాలాంధ్ర- తిరుపతి : శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆలయంలోని కల్యాణ మండపంలో స్వామి, అమ్మవార్లకు మంగళవారం స్నపన తిరుమంజనం (పవిత్రస్నానం) శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఉదయం 10.30 నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు ప్రధాన కంకణభట్టర్ బాలాజి రంగాచార్యులు ఆధ్వర్యంలో ఈ విశేష ఉత్సవం నిర్వహించారు. ఇందులో ముందుగా విష్వక్సేనారాధన, పుణ్యహవచనం, నవకలశాభిషేకం, రాజోపచారం నిర్వహించారు. అనంతరం ఛత్ర ఛామర వ్యజన దర్పణాది నైవేద్యం, ముఖ ప్రక్షాళన, ధూపదీప నైవేద్యం చేపట్టారు. అర్ఘ్యపాద నివేదనలో భాగంగా పాలు, పెరుగు,తేనె, కొబ్బరినీళ్లు, పసుపు, గంధంతో స్నపనం నిర్వహించారు.ఈ సందర్భంగా తైత్తరీయ ఉపనిషత్తు, పురుషసూక్తం, శ్రీసూక్తం, భూసూక్తం, నీలాసూక్తం, పంచశాంతి మంత్రములు, దివ్యప్రభంధములోని అభిషేక సమయంలో అనుసంధానము చేసే పాశురాలను అర్చకులు పఠించారు. ఈ వేడుకలో ఒకో క్రతువులో ఒక మాల వంతున రోజా ,సంపంగి తదితర ఏడు రకాల మాలలను స్వామి, అమ్మవార్లకు అలంకరించారు.ఈ కార్యక్రమంలో ఆలయ డెప్యూటీ ఈవో వరలక్ష్మి, ఏఈవో గురుమూర్తి, సూపరింటెండెంట్ చెంగల్రాయులు, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ కిరణ్ కుమార్ రెడ్డి, ఆలయ అర్చకులు విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

క్రీడాకారుల ప్రోత్సాహానికి తనవంతు సహకారం:బొల్లినేని

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి : క్రీడల్లో రాణించేందుకు నాణ్యత కలిగిన ప్రమాణాలు అవసమరి, క్రీడాకారుల ప్రోత్సాహానికి తనవంతు సహకారం అందిస్తానని రాచగున్నేరి మాజీ సర్పంచ్, పారిశ్రామిక వేత్త బొల్లినేని జగన్నాథనాయుడు అన్నారు. పట్టణంలోని ఆర్ పీ బీ ఎస్ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో టేబుల్ టెన్నిస్ క్రీడాకారులకు మంగళవారం ఆయన బ్యాట్ లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జగన్నాథం నాయుడు మాట్లాడుతూ పాఠశాలలో రాష్ట్ర స్థాయి టేబుల్ టెన్నిస్ క్రీడలో సత్తా చాటగలిగిన విద్యార్థులున్నట్లు ఫిజికల్ డైరెక్టర్లు తెలిపారన్నారు. వారు క్రీడల్లో రాణించేందుకు తగిన నాణ్యతా ప్రమాణాలు కలిగిన బ్యాట్లు అవసరమని కోరారన్నారు. ఈ నేపథ్యంలో రూ.10 వేల విలువ కలిగిన 10 బ్యాట్ లను విద్యార్థులకు అందించినట్లు పేర్కొన్నారు. క్రీడల్లో ఉజ్వల స్థాయికి చేరుకోవాలంటూ విద్యార్థులను ప్రోత్సహించారు. భవిష్యత్తులోను విద్యార్థులకు అవసరమైన సహకారాన్ని అందించేందుకు కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. కార్యక్రమంలో నాయకులు మునిరెడ్డి, శ్రావణ్ నాయుడు, కార్తిక్, రమేష్ ప్రధానోపాధ్యాయులు శివకుమార్, పీడీలు వెంకటముని, ఇందిర, సరోజ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రాష్ట్ర భవిష్యత్తు కోసమే 'యువగళం'

17నుంచి శ్రీకాళహస్తిలో నారా లోకేష్ పాదయాత్ర - విజయవంతానికి వేలాదిగా తరలిరండి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: రాష్ట్ర భవిష్యత్తు కోసమే తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ 'యువగళం' పాదయాత్ర చేస్తున్నట్లు ఆ పార్టీ నేత, మాజీ శాసనమండలి సభ్యులు బీదా రవిచంద్ర యాదవ్ చెప్పారు. ఈ నెల 17 నుంచి ఐదు రోజుల పాటు శ్రీకాళహస్తి నియోజకవర్గంలో నారా లోకేష్ చేపట్టిన 'యువగళం' పాదయాత్ర జరుగనుంది. ఈ నేపథ్యంలో శ్రీకాళహస్తి పట్టణంలోని ఎన్టీఆర్ భవన్ లో మంగళవారం నియోజకవర్గం ఇన్ ఛార్జి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి అధ్యక్షతన కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి హాజరైన బీద రవిచంద్రయాదవ్ మాట్లాడుతూ... రాష్ట్రంలో పరిస్థితులు చాలా దారుణంగా ఉన్నాయన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ అనాలోచిత నిర్ణయాలతో ఆంధ్రప్రదేశ్ ఆర్థికంగా దివాళా తీసిందన్నారు. ఈ నెల 12వ తేదీ వచ్చినా ప్రభుత్వ ఉద్యోగులకు వేతనాలు చెల్లించలేని దుస్థితిలో రాష్ట్ర ప్రభుత్వం ఉందన్నారు. పదవీ విరమణ పొందిన రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు ప్రతి నెలా సకాలంలో పింఛను సొమ్ము ఇవ్వక పోవడంతో వారు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ పరిస్థితులు మారాలంటే ఏపీలో మళ్లీ చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాల్సిన అవసరం ఉందన్నారు. తెలుగుదేశం పార్టీకి పాదయాత్రలు కొత్తవి కాదన్నారు. నారా చంద్రబాబునాయుడు ప్రజల కోసం 'మీ కోసం' పాదయాత్ర చేశారన్నారు. అంతకు మునుపు తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు చైతన్య రథయాత్ర చేశారన్నారు. ప్రస్తుతం నేటి తరం కోసం తెలుగుదేశం పార్టీ యువనేత నారా లోకేష్ 'యువగళం' పాదయాత్ర చేస్తున్నారన్నారు. ఈ యాత్రను భగ్నం చేయడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ ఎన్నో కుట్రలు చేస్తున్నారన్నారు. యువగళం పాదయాత్రలో నారా లోకేష్ ప్రజల కష్టాలు తెలుసుకుని... వారితో మాట్లాడటానికి అవకాశం లేకుండా చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం పోలీసులను ఉసిగొల్పుతోందన్నారు. ప్రజలతో మాట్లాడనివ్వకుండా అనేక అడ్డంకులు సృష్టిస్తున్నారని బీద రవిచంద్ర యాదవ్ ఆవేదన వ్యక్తం చేశారు. మైకులో మాట్లాడకుండా అది లాగేస్తున్నారని... స్టూలు ఎక్కితే అది కూడా పోలీసులు లాగేయడానికి ప్రయత్నించారని ఆయన చెప్పారు. జగన్ నియంత పాలనలో భావ ప్రకటన కూడా హరించి వేస్తున్నారని ఆయన విమర్శించారు. నారా చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి, వైఎస్ జగన్, వారి కుటుంబ సభ్యులు పాదయాత్రలు చేశారన్నారు. అయితే ఆ నాడు వారికి చంద్రబాబు ప్రభుత్వం ఎలాంటి అడ్డంకులు సృష్టించలేదన్నారు. పటిష్టమైన బందోబస్తు పెట్టి వారి పాదయాత్ర సవ్యంగా జరగడానికి సహకరించారన్నారు. అయితే నేడు జగన్ మాత్రం అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారన్నారు. కుప్పంలో గత నెల 27న ప్రారంభమైన యువగళం పాదయాత్రకు జగన్ ప్రభుత్వం అడుగడుగునా అడ్డంకులు సృష్టిస్తోందన్నారు. మట్టి రోడ్లపై కూడా సమావేశాలు నిర్వహించకుండా పోలీసులు అడ్డుకుంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. జగన్ ఆదేశాలతోనే పోలీసులు ఇలా వ్యవహరిస్తున్నారని బీద రవిచంద్ర యాదవ్ అభిప్రాయ పడ్డారు. యువగళం పాదయాత్ర విషయంలో పోలీసులు చాలా దారుణంగా వ్యవహరిస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కనీసం తెలుగేశం పార్టీ జెండా పట్టుకున్న కేసులు పెడుతూ వేధిస్తున్నారన్నారు. జగన్ నిరంకుశ పాలనకు ఇదే ఒక తార్కాణమన్నారు. పోలీసులు ఎంత రెచ్చగొట్టినా కార్యకర్తలు సహనం పాటించి యువగళం పాదయాత్ర జయప్రదం చేయడానికి సహకరించాలని ఆయన కోరారు. అంతకు మునుపు రేపల్లె శాసనసభ్యులు అనగాని సత్యప్రసాద్ మాట్లాడుతూ... ప్రజా సంరక్షణ కోసం, రాష్ట్రంలో పాలన గాడిన పెట్టడానికి నారా లోకేష్ యువగళం పాదయాత్ర చేస్తున్నారన్నారు. నారా లోకేష్, బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి చిన్న నాటి మిత్రులన్నారు. నారా లోకేష్ కు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి గుండె లాంటి వాడన్నారు. ఇంత మంచి మిత్రుని నియోజకవర్గంలో జరిగే పాదయాత్రను జయప్రదం చేయాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ఇక జగన్ పాలనపై అనగాని సత్యప్రసాద్ విమర్శలు గుప్పించారు. జగన్ ది నియంత పాలన అని చెప్పారు. నవరత్నాలు ఒక బూటకం అన్నారు. జగన్ తీరుతో రాష్ట్రంలో వ్యవస్థలు అన్నీ నిర్వీర్యం అయ్యాయని సత్యప్రసాద్ ఆవేదన వ్యక్తం చేశారు. యువగళం పాదయాత్రలో వైసీపీకి వణుకు పుట్టిందన్నారు. అందుకే అడుగునా అడ్డంకులు సృష్టిస్తున్నారు. ఈ అడ్డంకులను అధిగమించి అందరం ఐకమత్యంగా 'యువగళం' విజయవంతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. చంద్రబాబు నాయుడును మళ్లీ ముఖ్యమంత్రి చేయడానికి అందరూ కలసి కట్టుగా పని చేద్దామని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం శ్రీకాళహస్తి మాజీ శాసనసభ్య సత్రవాడ మునిరామయ్య మాట్లాడుతూ... మాజీ ముఖ్యమంత్రి, టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు విజన్ ఉన్న నేత అన్నారు. ఆయనకు, తనకు మధ్య మంచి సంబధం ఉందన్నారు. తమది విడదీయరాని అనుబంధం అన్నారు. రాష్ట్రాభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యం అన్నారు. రాజకీయాల్లో హుందాతనం అవసరం అన్నారు. తమ రాజకీయాలు వేరు... ఇప్పటి రాజకీయాలు వేరు అని ఆయన చెప్పారు. శ్రీకాళహస్తిలో 'ఎమ్మెల్యే 'అనే పదవి అత్యంత పవిత్రమైనదని అన్నారు. ముక్కంటి క్షేత్రంలో అహం పనికిరాదన్నారు. తండ్రి పాత్ర పోషిస్తూ... శ్రీకాళహస్తి నియోజకవర్గం ఇంచార్జ్ బొజ్జల సుధీర్ రెడ్డి గెలుపు కోసం అహర్నిశలు కృషి చేస్తానన్నారు. 2024 ఎన్నికల్లో బొజ్జల వెంకట సుధీర్ రెడ్డిని ఎమ్మెల్యే చేయడం తన లక్ష్యమన్నారు. వైసీపీ అక్రమ మార్గంలో గెలవడానికి అన్ని రకాలుగా ప్రయత్నిస్తుందన్నారు. వాటిని తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు ధైర్యంగా ఎదుర్కోవాలన్నారు. అక్రమ కేసులకు ఎవరూ భయపడవద్దన్నారు. కార్యకర్తలకు అండగా ఉంటానని ఆయన భరోసా ఇచ్చారు. బొజ్జల వెంకట సుధీర్ రెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించడం కోసం తన సర్వ శక్తులు ధార పోస్తానని ఆయన చెప్పారు. రానున్నది రామరాజ్యం అన్నారు. ఇక టీడీపీ యువనేత సత్రవాడ ప్రవీణ్ మాట్లాడుతూ.. మాజీ ముఖ్యమంత్రి, టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు తమ కుటుంబంపై చూపిన ఆదరణ మరువలేనిదన్నారు. గత మంగళవారం రోజు చంద్రబాబునాయుడు సమక్షంలో టీడీపీలో చేరడం... అదే మంగళవారం నాడు శ్రీకాళహస్తిలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తొలిసారి అడుగుపెట్టడం చాలా సంతోషంగా ఉందన్నారు. టీడీపీ వారు తనను కుటుంబ సభ్యునిగా భావించి ఆదరించాలని కోరారు. తాను కూడా ఒక సాధారణ కార్యకర్తగా... సోదర సమానులైన శ్రీకాళహస్తి నియోజకవర్గ ఇన్చార్జ్ బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి గెలుపు కోసం అహర్నిశలు కృషి చేస్తానన్నారు. అందరం కలిసి కట్టుగా సమన్వయంతో 2024 సార్వత్రిక ఎన్నికల్లో శ్రీకాళహస్తిలో టీడీపీ జెండా ఎగురువేద్దామని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో తెలుగుదేశం పార్టీ నేతలు సత్య, గాలి చలపతినాయుడు, గుమ్మడిపూడి దశరథాచారి, రెడ్డివారి గురవారెడ్డి, విజయకుమార్, ధనుంజయులునాయుడు, బాలాజీ నాయుడు, తాటిపర్తి రవీంద్రనాథరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

'యువగళం' విజయవంతం చేద్దాం: సుధీర్ రెడ్డి

శ్రీకాళహస్తి నియోజవర్గంలో ఈ నెల 17 నుంచి ఐదు రోజుల పాటు జరగనున్న తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పాదయాత్రను జయప్రదం చేయాలని తెలుగుదేశం పార్టీ నియోజకవర్గం ఇన్ ఛార్జి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. శ్రీకాళహస్తి పట్టణంలోని ఎన్టీఆర్ భవన్ లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. 17వ తేదీ శుక్రవారం ఉదయం 8గంటల ప్రాంతంలో నారా లోకేష్ పాదయాత్ర తొట్టంబేడు మండలం చిట్టత్తూరు పంచాయతీ పరిధిలోని లక్ష్మీపురం వద్దకు పాదయాత్ర ప్రవేశిస్తుందన్నారు. అక్కడ నుంచి కొత్తకండ్రిగ, శివనాథపురం, రాజీవ్ నగర్ మీదుగా రామచంద్రాపురం చేరుకుంటుదన్నారు. రామచంద్రా పురం వద్ద రైతులతో సమావేశం నిర్వహిస్తారని ఆయన చెప్పారు. అక్కడ నుంచి బంగారమ్మకాలనీ మీదుగా పురపాలక సంఘం కార్యాలయం, వీఎంసీ కూడలి మీదుగా ఆర్టీసీ బస్టాండు సమీపంలోని ఎన్టీఆర్ విగ్రహం వద్దకు చేరుకుని... ఎన్టీఆర్ కు నివాళులు అర్పిస్తారన్నారు. ఆ తరువాత పట్టణంలో పాదయాత్ర ఉంటుందన్నారు. ఈ పాదయాత్రలో ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

వైభవం... కైలాసనాథుని ధ్వజారోహణం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి పట్టణంలోని శ్రీకాళహస్తీశ్వర ఆలయంలో మహా శివరాత్రి వార్షిక బ్రహ్మోత్సవాలకు రమ్మంటూ సకల దేవతా గణాలకు స్వాగతం పలుకుతూ మంగళవారం మధ్యాహ్నం కైలాస నాథుని ధ్వజారోహణం కార్యక్రమం వైభవంగా సాగింది. ముక్కంటి భక్తులు సమర్పించిన చీరలతో స్వామివారి ధ్వజస్తంభం వద్ద ధ్వజం ఎగుర వేశారు. ధ్వజారోహణం పూర్తయిన తరువాత స్వర్ణముఖి నదీ జలాలతో త్రిశూలాన్ని శుద్ధి చేశారు. శ్రీకాళహస్తీశ్వర ఆలయంలో మహాశివరాత్రి ఉత్సవాలకు సోమవారం భక్తకన్నప్ప ధ్వజారోహణంతో అంకురార్పణ జరిగిన సంగతి తెలిసిందే. రెండవ రోజైన మంగళవారం శ్రీకాళహస్తీశ్వరునికి ధ్వజారోహణం శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఇందులో భాగంగా స్వామి వారి గర్భాలయానికి ముందు భాగాన ఉన్న ధ్వజస్తంభం వద్ద గంగాభవానీ సమేత పరమశివుడు, జ్ఞాన ప్రసూనాంబ అమ్మవారి ఉత్సవ మూర్తులను ఉంచారు. ఈ ఉత్సవ మూర్తులను దివ్యాభరణాలతో అలంకరించారు. ఆలయ పురోహితులు, అధికారులు శాస్త్రోక్తంగా ధ్వజారోహణానికి పూజా ద్రవ్యాలను అందజేశారు. ఇక ధ్వజారోహణానికి అవసరమైన పూజా సామాగ్రిని, సారెను ఉభయ దారులు అందజేశారు. అనంతరం వేదపండితుల మంత్రోచ్ఛరణల మధ్య స్వామి, అమ్మవార్లకు వివిధ రకాల పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ధ్వజారోహణం తిలకించడానికి విశేష సంఖ్యలో భక్తులు విచ్చేశారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు, ఆలయ కార్యనిర్వహణాధికారి కేవీ సాగర్ బాబు, శ్రీకాళహస్తి ఆర్డీవో కేవీస్ రామారావు, డిప్యూటీ ఈవో ఎస్ ఆర్ కృష్ణారెడ్డి, బియ్యపు శ్రీవాణి, బియ్యపు పవిత్రారెడ్డి, ధర్మకర్తల మండలిసభ్యులు, ప్రత్యేక ఆహ్వానితులు, ఆలయ అధికారులు పాల్గొన్నారు.

వెండి అంబారీలపై శివ,పార్వతుల పురవిహారం

మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలలో భాగంగా మంగళవారం సాయంత్రం ముక్కంటి ఆలయంలో స్వామి వారి ధ్వజారోహణం కార్యక్రమం పూర్తయిన తరువాత గంగాభవానీ సమేత పరమేశ్వరుడు ఒక వెండి అంబారీపై... జ్ఞానప్రసూనాంబ అమ్మవారు మరో వెండి అంబారీపై అధిష్టించి పురవిహారం చేశారు. శ్రీవల్లీ, దేవసేన సమేత సుబ్రహ్మణ్యం స్వామి, చండికేశ్వరుడు, వినాయకుడు, భక్తకన్నప్ప వీరిని అనుసరించారు. మంగళ వాయిద్యాలు, మేళ తాళాల మధ్య పురవిహారం చేస్తున్న శివ, పార్వతులను దర్శించుకోవడానికి భక్తులు బారులు తీరారు. కర్పూర హారతులు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. కాగా స్వామి, అమ్మవార్ల పురవిహారం సందర్భంగా వివిధ కళారూపాలు ప్రదర్శించారు.

పర్యావరణ పరిరక్షణ మన భాద్యత

రాళ్లపల్లి రామమూర్తి - మాజీ వైస్ ఛాన్సెలర్

విశాలాంధ్ర - తిరుపతి : మారుతున్న వాతావరణ పరిస్థితులు భూమి మనుగడకు ప్రమాదం గా మారుతున్న ప్రస్తుత తరుణంలో పర్యావరణ పరిరక్షణ కు పూనుకోవాలని యూనివర్సిటీ తిరుపతి మాజీ వైస్ ఛాన్సెలర్ రాళ్లపల్లి రామామూర్తి పిలుపునిచ్చారు. సమాజాన్ని ఉద్ధరించడానికి గొప్ప గొప్ప పనులు చేయాల్సిన పనిలేదు అని కేవలం ఒక మొక్క నాటినా చాలు అని తుడా సెక్రటరీ లక్ష్మి తెలిపారు. ఆంధ్రప్రదేశ్ నేషనల్ గ్రీన్ కోర్ రాష్ట్ర డైరెక్టర్ పి ప్రవంతి ఆదేశాల మేరకు జిల్లాల విభజన జరిగిన తర్వాత నియమించబడిన జిల్లా సమన్వయ కర్త లు, క్లస్టర్ రిసోర్స్ పర్సన్ లకు స్కూల్స్ లో ఎకొ క్లబ్ ల నిర్వహణ, ప్రకృతి శిబిరాల ఏర్పాటు, బీచ్ క్లీనింగ్, ప్లాస్టిక్ రహిత పాఠశాల లు వంటి అంశాలతో బాటు కేంద్ర పర్యావరణ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించ బడుతున్న లైఫ్ : జీవన శైలి కోసం పర్యావరణం నిర్వహణ పైన ఒక రోజు శిక్షణ రీజినల్ సైన్స్ సెంటర్‌లో జరిగింది. ఈ కార్యక్రమం లో 103 మంది జిల్లా సమన్వయకర్తలు, క్లస్టర్ కోఆర్డినేటర్స్ పాల్గొన్నారని స్టేట్ కోఆర్డినేటర్ పి నీలకంఠయ్య తెలిపారు.శిక్షణ పొందిన కోఆర్డినేటర్స్ తమ జిల్లాల లోని గ్రీన్ టీచర్స్ కి శిక్షణ ఇచ్చి విద్యార్థులలో పర్యావరణ స్పృహను పెంచడానికి ఈ శిక్షణ దోహదపడుతుంది అని అయన ఒక ప్రకటన లో తెలిపారు..కార్యక్రమంలో రీజినల్ సైన్స్ సెంటర్ బోర్డు మెంబెర్ ఎస్ విశ్వనాథ రెడ్డి పాల్గొని మొక్కలు నాటడం మన ప్రతి ఒక్కరి భాద్యత అని తెలిపారు.కార్యక్రమం లో తిరుపతి జిల్లా సమన్వయ కర్త హరి శంకర్, కల్పన, సత్య, జయకర్ లు పాల్గొన్నారు.

ఎర్రచందనం స్మగ్లర్లు అరెస్ట్

విశాలాంధ్ర - తిరుపతి : అన్నమయ్య జిల్లా పరిధిలో బాలపల్లి రేంజ్ లో టాస్క్ ఫోర్స్ అధికారులు 16 ఎర్రచందనం దుంగలతో పాటు నలుగురు స్మగ్లర్లను అరెస్టు చేశారు వీరి నుంచి ఇన్నోవా వాహనం ఒక ద్విచక్ర వాహనం 80000 రూపాయల నగదును స్వాధీనం చేసుకున్నారు. టాస్క్ ఫోర్స్ ఎస్పీ చక్రవర్తి ఆదేశాల మేరకు ఆర్ఐ కృపానంద టీం అన్నమయ్య జిల్లా రాజంపేట సమీపంలో బాలపల్లి రేంజ్ తుని కొండ ఫారెస్ట్ లో పరిధిలో కూంబింగ్ చేస్తుండగా కొంత మంది ఇన్నోవా కారులో ఎర్రచందనం దుంగలను లోడ్ చేస్తూ కనిపించారు వారిని చుట్టుముట్టి దుంగల తో పాటు ఇన్నోవా కారు హీరో మోటార్ సైకిల్ స్వాధీనం చేసుకుని వారి నుంచి 80000 రూపాయల నగదును రికవరీ చేశారు. దీనికి సంబంధించి నలుగురు స్మగ్లర్లను అరెస్టు చేశారు.

ఫిబ్రవరి 15న శ్రీ కల్యాణ వెంకన్న గరుడసేవ

విశాలాంధ్ర -చంద్రగిరి: శ్రీనివాసమంగాపురం శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఐదో రోజైన బుధవారం రాత్రి విశేషమైన గరుడ వాహనసేవ అత్యంత వైభవంగా జరుగనుంది. రాత్రి 7 నుండి 9 గంటల వరకు తనకు ప్రీతిపాత్రమైన గరుడవాహనంపై స్వామివారు భక్తులకు దర్శనమివ్వనున్నారు.శ్రీవారి గరుడసేవకు ఆలయంలో టీటీడీ ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. ఆలయంలో ప్రత్యేక పుష్ప, విద్యుత్ దీపాలంకరణలు పూర్తి చేశారు. భక్తులకు అన్నప్రసాదాలు, తాగునీరు, పాలు, మజ్జిగ పంపిణీ చేయనున్నారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని విజిలెన్స్, పోలీస్ విభాగాల సమన్వయంతో ట్రాఫిక్‌కు ఇబ్బందులు లేకుండా వాహనాల పార్కింగ్ తో పాటు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టారు.

శ్రీవారి లక్ష్మీకాసులహారం శోభాయాత్ర :

గరుడసేవలో స్వామివారికి అలంకరించేందుకు తిరుపతిలోని టీటీడీ పరిపాలన భవనం నుంచి బుధవారం మధ్యాహ్నం 2గంటలకు తిరుమల శ్రీవారి లక్ష్మీహారాన్ని ఊరేగింపుగా తీసుకు వెళతారు.

శ్రీ ఆండాళ్ అమ్మవారి మాలల ఊరేగింపు :

అదేవిధంగా బుధవారం ఉదయం 7 గంటలకు తిరుపతిలోని శ్రీ గోవిందరాజస్వామివారి ఆలయం నుంచి శ్రీ ఆండాళ్ అమ్మవారి మాలల ఊరేగింపు ప్రారంభమవుతుంది. నగర వీధుల్లో ఊరేగింపుగా ఉదయం 11 గంటలకు శ్రీనివాసమంగాపురానికి చేరుకుంటాయి .

మకర వాహనంపై కపిలతీర్థ విభుడు

విశాలాంధ్ర-తిరుపతి: తిరుపతి లోని శ్రీ కపిలేశ్వరస్వామి వారి బ్రహ్మోత్సవాల్లో నాలుగో రోజైన మంగళవారం ఉదయం శ్రీ కపిలేశ్వరస్వామివారు సోమస్కందమూర్తిగా కామాక్షి అమ్మవారి సమేతంగామకరవాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. భజనమండళ్ల కోలాటాలు, భజనలు, మంగళవాయిద్యాల నడుమ పురవీధుల్లో వాహనసేవ కోలాహలంగా జరిగింది.మకరం గంగాదేవికి నిత్యవాహనం. గంగ పరమశివుని శిరస్సుపై నివసిస్తోంది. గంగాదేవి వాహనమైనమకరం తపమాచరించి శివానుగ్రహాన్ని పొంది ఆ పరమశివునికివాహనమైందని శైవాగమాలు తెలియజేస్తున్నాయి.మకరం జీవప్రకృతికి ఉదాహరణ. భగవంతుని ఆశ్రయించినంత వరకు జీవుడు నీటిలో మొసలిలా బలపరాక్రమంతో జీవించవచ్చు.అనంతరం ఉదయం 10.30 నుండి 11.30 గంటల వరకు అర్చకులు స్నపన తిరుమంజనం నిర్వహించారు. శ్రీ సోమస్కందమూర్తి, శ్రీ కామాక్షిదేవి అమ్మవారికి పాలు, పెరుగు, తేనె, పండ్లరసాలు, చందనంతో అభిషేకం చేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ డెప్యూటీ ఈఓ దేవేంద్ర బాబు, ఏఈఓ పార్థ సారధి, సూపరింటెండెంట్ భూపతి, టెంపుల్ ఇన్స్ పెక్టర్లు రవికుమార్, బాలకృష్ణ, విశేషంగా భక్తులు పాల్గొన్నారు.

వైభవంగా కల్యాణ వేంకటేశ్వరుస్వామి స్నపన తిరుమంజనం

విశాలాంధ్ర -చంద్రగిరి: శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆలయంలోని కల్యాణ మండపంలో స్వామి, అమ్మవార్లకు మంగళవారం స్నపన తిరుమంజనం (పవిత్రస్నానం) శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఉదయం 10.30 నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు ప్రధాన కంకణభట్టర్ శ్రీ బాలాజి రంగాచార్యులు ఆధ్వర్యంలో ఈ విశేష ఉత్సవం నిర్వహించారు. ఇందులో ముందుగా విష్వక్సేనారాధన, పుణ్యహవచనం, నవకలశాభిషేకం, రాజోపచారం నిర్వహించారు. అనంతరం ఛత్ర ఛామర వ్యజన దర్పణాది నైవేద్యం, ముఖ ప్రక్షాళన, ధూపదీప నైవేద్యం చేపట్టారు. అర్ఘ్యపాద నివేదనలో భాగంగా పాలు, పెరుగు,తేనె, కొబ్బరినీళ్లు, పసుపు, గంధంతో స్నపనం నిర్వహించారు. ఈ సందర్భంగా తైత్తరీయ ఉపనిషత్తు, పురుషసూక్తం, శ్రీసూక్తం, భూసూక్తం, నీలాసూక్తం, పంచశాంతి మంత్రములు, దివ్యప్రభంధములోని అభిషేక సమయంలో అనుసంధానము చేసే పాశురాలను అర్చకులు పఠించారు. ఈ వేడుకలో ఒకో క్రతువులో ఒక మాల వంతున రోజా ,సంపంగి తదితర ఏడు రకాల మాలలను స్వామి, అమ్మవార్లకు అలంకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ డెప్యూటీ ఈవో వరలక్ష్మి, ఏఈవో గురుమూర్తి, సూపరింటెండెంట్ చెంగల్రాయులు, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ కిరణ్ కుమార్ రెడ్డి, ఆలయ అర్చకులు విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

వీర జవాన్లకు ఏబీవీపీ నివాళులు

విశాలాంధ్ర - తిరుపతి : గూడూరు స్థానిక లయోలా కళాశాల ఆవరణంలో 2019లో పుల్వామా దాడిలో వీరమరణం పొందిన జవాన్లకు ఏబీవీపీ ఆధ్వర్యంలో మంగళవారం ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఏబీవీపీ తిరుపతి జిల్లా హాస్టల్స్ కన్వీనర్ చిన్న మాట్లాడుతూ 2019 లో జమ్మూకాశ్మీర్ రాష్ట్రంలో పుల్వామా జిల్లాలో ప్రయాణిస్తున్న సైనికుల కాన్వాయ్ పై జైషే మహమ్మద్ ఉగ్రవాదులు మందుపాతర పెట్టి 44 మంది సైనిక వీరులను బలితీసుకున్నారన్నారు. దేశం కోసం తమ కన్న తల్లిదండ్రులని, భార్యా, పిల్లలని కూడా వదిలి చనిపోతామని కూడా తెలిసి దేశ సరిహద్దుల్లో కంటికి రెప్పలా కాపాడుతున్న సైనికులకు ఏమిచ్చి మనం రుణం తీర్చుకోగలమన్నారు. మైనస్ 55 డిగ్రీ ల చలిలో కూడా, ఆక్సిజన్ అందని అతి ఎత్తైన సియాచిన్ లాంటి ప్రదేశాలలో మంచు కురుస్తున్నా, రక్తం గడ్డకడుతున్నా, ప్రాణం పోతున్నా మనకోసం, దేశ రక్షణ కోసం తమ ప్రాణాలను కూడా బలి ఇవ్వడానికి సిద్ధమై శత్రువులతో పోరాడుతున్న మన సైనిక సోదరులకు ఏమి ఇవ్వగలమన్నారు. వీరమరణం పొందిన ప్రతి ఒక్క జవాన్ కి ఏబీవీపీ గూడూరు శాఖ నివాళులర్పిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ నాయకులు చైతన్య, కిరణ్, కుమార్ స్వామి, మహేష్, రాజు, కృష్ణ, రోషన్, శివ, జయకృష్ణ, శంకర్ విద్యార్థులు, ఏబీవీపీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

క్రీడాపోటీల్లో రాణిస్తున్న టీటీడీ దివ్యాంగ ఉద్యోగులు

విశాలాంధ్ర- తిరుపతి : టీటీడీ ఉద్యోగుల క్రీడాపోటీల్లో భాగంగా మంగళవారం జరిగిన పోటీ లవివరాలు ఇలా ఉన్నాయి.- దివ్యాంగ ఉద్యోగుల టేబుల్ టెన్నిస్ సింగిల్స్ పోటీల్లో భాస్కర్ విజయం సాధించగా, సత్యం రన్నరప్ గా నిలిచారు.- దివ్యాంగ ఉద్యోగుల టేబుల్ టెన్నిస్ డబుల్స్ పోటీల్లో సంతానం, రెడ్డప్ప విజయం సాధించగా, రవికుమార్, సత్యం రన్నరప్ గా నిలిచారు.- దివ్యాంగ మహిళా ఉద్యోగుల టేబుల్ టెన్నిస్ సింగిల్స్ పోటీల్లో ప్రియాంక విజయం సాధించగా, ఎస్.తులసమ్మ రన్నరప్ గా నిలిచారు.- దివ్యాంగ ఉద్యోగుల టేబుల్ టెన్నిస్ డబుల్స్ పోటీల్లో బి.అరుణ కుమారి, టి.గంగోజమ్మ విజయం సాధించగా, కె.విజయలక్ష్మి, టి.ఎస్.ప్రియాంక రన్నరప్ గా నిలిచారు.- 45 ఏళ్లు పైబడిన మహిళల బ్లాంకెట్ వాలీ బాల్ పోటీల్లో జి.దామర సెల్వి జట్టు విజయం సాధించగా, కె.ఇందిర జట్టు రన్నరప్ గా నిలిచింది.- 45 ఏళ్లలోపు మహిళల బ్లాంకెట్ వాలీ బాల్ పోటీల్లో టి.గంగాదేవి జట్టు విజయం సాధించగా, మనోజ జట్టు రన్నరప్ గా నిలిచింది.- విశ్రాంత మహిళా ఉద్యోగుల టెన్నికాయిట్ డబుల్స్ పోటీల్లో బి.లలితమ్మ, డి.భారతి విజేతలు కాగా, భారతి, మీనా కుమారి రన్నర్స్ గా నిలిచారు.

కల్యాణ వేంకటేశ్వరస్వామివారికి తిరుచ్చి బహుకరణ

విశాలాంధ్ర -చంద్రగిరి: శ్రీనివాసమంగాపురం శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామివారికి తిరుచ్చికి చెందిన శ్రీ రామ్ కుమార్ బాలకృష్ణన్, తిరుపతికి చెందిన శ్రీమతి గీత లక్ష్మి, శ్రీ హృదయ్ అనే భక్తులు కలిసి మంగళవారం సాయంత్రం రూ.10 లక్షలు విలువ గల తిరుచ్చిని బహూకరించారు.ఆలయంలో తిరుచ్చికి శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించి ఆలయ డెప్యూటీ ఈవో వరలక్ష్మికి అందించారు.ఈ కార్యక్రమంలో ఏఈవో గురుమూర్తి, సూపరింటెండెంట్ చెంగల్రాయులు, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ కిరణ్ కుమార్ రెడ్డి, ఆలయ అర్చకులు, ఇతర అధికారులు, పాల్గొన్నారు.

విశాలాంధ్ర
చిత్తూరు జిల్లా

కలెక్టరేట్ ఎదుట విఆర్ఏల ధర్నా

విశాలాంధ్ర -చిత్తూరు: తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం చిత్తూరు కలెక్టరేట్ ఎదుట వీఆర్ఏలు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా వి.ఆర్.ఏ. జిల్లా అధ్యక్షులు కోదండ,సీఐటీయూ జిల్లా అధ్యక్షులు చైతన్య లు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం డిసెంబరు లో జారీ చేసిన ఫేస్ యాప్ ని ,బయోమెట్రిక్ పద్ధతి ని రద్దు చేయాలని వీఆర్ఏలకు కనీస వేతనం రూ 26000 లు ఇవ్వాలని, నామినిలను విఆర్ఏలుగా గుర్తించాలను డిమాండ్ చేశారు. రాష్ట్ర సంఘం పిలుపుమేరకు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో ని కలెక్టరేట్ ల ఎదుట జరుగుతున్న వి.ఆర్.ఏ.ల ఆందోళనను దృష్టిలో ఉంచుకుని ముఖ్యమంత్రి జోక్యం చేసుకొని వి.ఆర్.ఏ.ల ఉద్యోగాలకు ఎసరు పెట్టె ఫేస్ యాప్ని రద్దు చేయాలని కోరారు. ముఖ్యమంత్రి పాదయాత్ర ల సందర్భంగా ఇచ్చిన హామీ మేరకు వేతనాలు పెంచాలని కోరారు. పెద్దగా చదువు లేని వి.ఆర్.ఏ.ల కు ఫేస్ యాప్ ,బయోమెట్రిక్ పద్ధతి పెట్టడం సరికాదని విమర్శించారు. ధర్నా లో యూనియన్ నాయకులు పెరుమాళ్, దేవేంద్ర,బద్ర,దేవరాజు,జీవరత్న,శ్రీనివాసులు తో బాటు వివిధ మండలానికి చెందిన వి.ఆర్.ఏ.లు పాల్గొన్నారు.

జోగిండ్ల బాధితులకు ఇంటిస్థలం నగదు మంత్రి సాయం

జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ పెద్దిరెడ్డి

విశాలాంధ్ర - పుంగనూరు: పట్టణం లోని ఎన్ఎస్‌పేట పుంగమ్మ చెరువు కట్ట పై ఉన్న జోగిండ్లను మున్సిపల్ అధికారులు పార్కు ఏర్పాటులో భాగంగా గత మూడు రోజుల కిందట తొలగించడం జరిగింది. ఆ ఇండ్లలో నివాసం ఉన్న బాధితులు తమకు న్యాయం జరిగేంత వరకు అక్కడి నుండి ఎక్కడికి వెళ్ళేది లేదని బేస్మించుకొని కూర్చోవడం జరిగింది ఈ విషయంపై స్పందించిన పుంగనూరు శాసనసభ్యులు రాష్ట్ర మంత్రివర్యులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పార్క్ అభివృద్ధిలో భాగంగా ఇండ్లను కోల్పోయిన 16 మంది బాధితులకు ఒక కుటుంబానికి పట్టణంలోని డిగ్రీ కళాశాల వెనుక భాగాన ఇంటి స్థలం ఇవ్వడంతో పాటు ఒక్కొక్కరికి ఇల్లు నిర్మాణం చేసుకోవడానికి 1,80,000 ఆర్థిక సాయం అందిస్తున్నట్లు హామీ ఇచ్చారని జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ పెద్దిరెడ్డి మున్సిపల్ కార్యాలయం నందు బాధితులతో సమావేశమై పేర్కొనడం జరిగింది. ఈ సందర్భంగా పెద్దిరెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలో అభివృద్ధిలో భాగంగా కొన్ని ఇబ్బందులు జరిగింటాయే గాని ఏ ఒక్కరిని ఇబ్బంది పెట్టే పరిస్థితి మా ప్రభుత్వానికి గాని మంత్రికి గాని లేదని తెలియజేశారు. నియోజవర్గంలో మేము చేస్తున్న అభివృద్ధిని ఓర్వలేక ప్రతిపక్ష పార్టీలు రాద్ధాంతం చేస్తున్నాయని ప్రతిపక్ష పార్టీల మాటలు ప్రజలు నమ్మకూడదని తెలియజేశారు. ఏ సమస్య ఉన్న పరిష్కరించడానికి సిద్ధంగా ఉన్నామని తెలియజేశారు .మంత్రి హామీ పై జోగిండ్ల బాధితులు హర్షం వ్యక్తం చేసి మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కి రాజంపేట పార్లమెంట్ సభ్యులు పెద్దిరెడ్డి మిథున్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర జానపద కళల చైర్మన్ కొండవీటి నాగభూషణం మున్సిపల్ చైర్మన్ హలీం భాష వక్ బోర్డు చైర్మన్ ఎండి అమ్ము కమిషనర్ నరసింహ ప్రసాద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కార్పొరేషన్ కాంట్రాక్ట్ కార్మికుల వినూత్న నిరసన

విశాలాంధ్ర -చిత్తూరు:చిత్తూరు మునిసిపల్ కార్పొరేషన్ కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ కార్మికుల పెండింగ్ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన దీక్షలో రెండో రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా మంగళవారం చిత్తూరు కార్పొరేషన్ కార్యాలయం ఎదుట కార్మికులు మోకాలిపై నిలబడి వినూత్న నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా చిత్తూరు మున్సిపల్ కార్పొరేషన్ కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షులు ఎస్ .నాగరాజు మాట్లాడుతూ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం అనేకసార్లు గతంలోని కమిషనర్లకు, హెల్త్ ఆఫీసర్లకు, తెలియజేసినప్పటికీ సమస్యలు పరిష్కరించడంలో సంబంధిత అధికారులు నిర్లక్ష్యం వహించడం వల్లే రిలే దీక్ష చేపట్టవలసి వచ్చిందని వాపోయారు గత 3, నాలుగు సంవత్సరాలుగా అధికారులు టెండర్ పిలిచినాము పని అయిపోతుంది అని గత 3 సంవత్సరాలుగా ఒకే విధంగా చెబుతూ సమస్యలు పరిష్కరించకుండా కాలయాపన చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.మంగళవారం హెల్త్ ఆఫీసర్ యూనియన్ నాయకులను చర్చ లకు ఆహ్వానించి కార్మికుల డిమాండ్లను పరిశీలించి మీ సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు వి.సి. గోపీనాథ్, మణి, దాసరి చంద్ర, రమాదేవి, యూనియన్ నాయకులు జయశంకర్ సుగుణ వినాయక రమణి చిరంజీవి బుల్లెమ్మ ఈశ్వర సుకన్య శోభన్ బాబు కస్తూరి పరదేశి వినోద్ కుమార్ సుబ్రహ్మణ్యం వినాయకమ్మ రామనాథం ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

ఇంటి నిర్మాణ పనులు వేగవంతం చేయండి

విశాలాంధ్ర - పులిచెర్ల-కల్లూరు: ఇంటి నిర్మాణ పనులు వేగవంతం చేయాలని ఎంపీడీవో సుగుణమ్మ అన్నారు. పులిచెర్ల మండలం కల్లూరులో మంగళవారం జగనన్న హౌసింగ్ కాలనీ నీ ఎంపీడీవో పరిశీలించారు .ఈ సందర్భంగా ఎంపీడీవో లబ్ధిదారులతో మాట్లాడుతూ నిర్మాణంలో ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు.ప్రభుత్వం సకాలంలో బిల్లులు చెల్లిస్తున్నదని అదేవిధంగా కాలనీలో అన్ని మౌలిక వసతులు ఏర్పాటు చేస్తున్నామని కాబట్టి త్వరగా ఇంటి నిర్మాణం పూర్తి చేసుకోవాలన్నారు. అదేవిధంగా హౌసింగ్ సిబ్బంది కూడా లబ్ధిదారులతో మాట్లాడి ఇంటి నిర్మాణం ఉగాది నాటికల్లా పూర్తిచేయాలని ఇందులో ఎటువంటి నిర్లక్ష్యం వహించిన కఠిన చర్యలు తీసుకుంటామని హౌసింగ్ సిబ్బందిని ఎంపీడీవో ఆదేశించారు. లబ్ధిదారులకు డ్వాక్రా సంఘాల ద్వారా హౌసింగ్ రుణాలు మంజూరు చేస్తామని కావలసిన వారు తీసుకొని వేగంగా గృహాలు నిర్మాణాలు పూర్తి చేయాలని లబ్ధిదారులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ త్యాగరాజు, వర్క్ ఇన్స్పెక్టర్ చంగల్ రాయలు, పంచాయతీ కార్యదర్శి యుగంధర్, సంతోష్ కుమార్, ఇంజనీరింగ్ అసిస్టెంట్ లు సునీల్ కుమార్, రోహిణి, వెల్ఫేర్ అసిస్టెంట్లు భరత్ కుమార్, ప్రకాష్, వాలంటీర్లు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

ఇంజనీరింగ్ ఫెయిర్‌లో మదర్ తెరిసా ఇంజనీరింగ్ విద్యార్థులు

విశాలాంధ్ర-పలమనేరు: అగస్త్య అంతర్జాతీయ ఫౌండేషన్ సైరోపసిస్ కంపెనీ వారిచే సంయుక్తంగా హైదరాబాదులోని విశ్వేశ్వరయ్య భవన్ నందు జరిగిన అన్వేషణ్ ప్రాజెక్ట్ 2023 సైన్స్ ఇంజనీరింగ్ ఫెయిర్ లో పలమనేరు మదర్ తెరిసా ఇంజనీరింగ్ కళాశాల ఈసీఈ విద్యార్థులు విశేషమైన ప్రతిభను కనబరిచి జోనల్ స్థాయిలో 2వ స్థానంలోను జాతీయస్థాయిలో 5 స్థానంలోను నిలిచి కళాశాలకు గుర్తింపును తెచ్చారని కళాశాల కరస్పాండెంట్ ఎం రవీంద్రబాబు తెలిపారు.మౌస్ ను ఉపయోగించకుండా చేతిలో గుర్తులతో కంప్యూటర్ ను ఉపయోగించేవర్చ్యుల్ మౌస్ అనే ప్రాజెక్టును వీరు రూపొందించి ప్రదర్శించారు. వీరితోపాటు గంగవరం ఉన్నత పాఠశాల విద్యార్థులు హర్షిత, మణితలు కూడా ఈ ప్రాజెక్టులో పాల్గొని హైదరాబాదులో ప్రదర్శించారు. బహుమతి పొందిన విద్యార్థినులను కళాశాల కరస్పాండెంట్ ఎం రవీంద్రబాబు చైర్మన్ ఎంఆర్ సునీల్ అకాడమిక్ డైరెక్టర్ డాక్టర్ రాజేందర్ రెడ్డి ప్రిన్సిపాల్ లక్ష్మీకాంత్ రెడ్డి ఈసీఈ హెచ్ ఓ డి శ్రీరామమూర్తి ఈసీఈ అధ్యాపకురాలు కుసుమ వారిని అభినందించారు.

ప్రజలందరి ఆరోగ్యం దేశానికి క్షేమం

విశాలాంధ్ర -పులిచెర్ల-కల్లూరు:- ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండడం దేశానికి క్షేమకరమని వైద్య అధికారిణి జానకిరావు అన్నారు. కల్లూరు పి హెచ్ సి ఆధ్వర్యంలో మంగళవారం కేంద్ర ఆరోగ్యశాఖ అమలు చేస్తున్న ఆయుష్మాన్ భారత్ లో భాగంగా సైకిల్ తొక్కండి ఆరోగ్యంగా ఉండండి అనే నినాదంతో చేపట్టిన సైకిల్ ర్యాలీని కల్లూరు ఎస్సై రవి ప్రకాష్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ రోజు సైకిల్ తొక్కడం వలన శారీరకంగా మానసికంగా దృఢంగా ఉంటామని సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉంటామని అన్నారు. కల్లూరు జడ్పీ హైస్కూల్ నుంచి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వరకు విద్యార్థులు ,ఉపాధ్యాయులు సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ సిద్దరామయ్య, పేరెంట్స్ కమిటీ చైర్మన్ మహమ్మద్ రఫీ, హెచ్ఎం పోకల తాతయ్య, వైద్య అధికారిణి హరిప్రియ , ఉపాధ్యాయులు వెంకట సిద్ధులు, అమర్నాథ్ , వేణుగోపాల్, జయచంద్ర, విమల విక్టోరియా,వైద్య సిబ్బంది శారద లావణ్య, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికల విధులను సమర్థవంతంగా నిర్వహించాలి:కలెక్టర్

విశాలాంధ్ర -చిత్తూరు: ప్రకాశం- నెల్లూరు- చిత్తూరు నియోజక వర్గ పట్టభద్రులు మరియు ఉపాధ్యా య ఎమ్మెల్సీ ఎన్ని కల సజావు నిర్వ హణకు నియామకం చేయబడ్డ నోడల్ అధికారులు వారి విధులను సమర్థ వంతంగానిర్వహించాలని జిల్లా కలెక్టర్ యం.హరినారాయణన్ పేర్కొన్నారు.మంగళవారం జిల్లా సచివాలయంలోని సమావేశపు మంది రంలో జిల్లా కలెక్టర్, జిల్లా జాయింట్ కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్, డి ఆర్ ఓ ఎన్.రాజశేఖర్ తో కలిసి ప్రకాశం- నెల్లూరు- చిత్తూరు నియోజక వర్గ పట్ట భద్రులు మరియు ఉపాధ్యాయ ఎమ్మె ల్సీ ఎన్నికల నిర్వహణపై నోడల్ అధికారులతో సమావేశం నిర్వహిం చారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మార్చి 13 నిర్వహించ నున్న ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణ లో భాగంగా మ్యాన్ పవర్ మేనేజ్మెంట్ ట్రైనింగ్, మెటీరియల్, ట్రాన్స్పోర్ట్ మేనే జ్మెంట్లకు సంబంధిం చి మరియు మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్, బ్యాలెట్ పేపర్ల ముద్రణ, స్ట్రాంగ్ రూమ్ ల ఏర్పాటు, కౌంటింగ్ కేంద్రాల ఏర్పాటు,రిసెప్షన్ అండ్ డిస్ట్రిబ్యూ షన్,రిపోర్టింగ్ సెల్ మరియు డైలీ రిపో ర్ట్స్,స్వీప్ యాక్టివిటీస్,ఎంసిఎంసి, వెబ్ కాస్టింగ్ తదితర అంశాలకు సంబంధించి నియామకం కాబడ్డ నోడల్ అధికారులు వారికి కేటాయించిన విధులను మరింత బాధ్యతాయుతంగా నిర్వహించాలన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికలను పటిష్టంగా నిర్వహిం చేందుకు పకడ్బందీ ప్రణాళికను సిద్ధం చేసుకోవాలని పోలింగ్ స్టేషన్ లో ఎన్నికల నిబంధనల మేరకు మౌలిక వసతుల కల్పనకు పరిశీలించాలని, ఎన్నికల నిర్వహణ కు మాస్టర్ ట్రైనర్లచే ప్రిసైడింగ్ అధికారుల కు శిక్షణ నిర్వహిం చాలన్నారు.. పోలింగ్ కు అవసర మయ్యే బ్యాలెట్ బాక్సులు సిద్ధం చేసుకోవాలని దీనితోపాటు డిస్ట్రి బ్యూషన్ సెంటర్ల నుండి పోలింగ్ కేంద్రాలకు బ్యాలెట్ బాక్స్ ల తరలింపు కు మరియు భద్రపరిచేందుకు స్ట్రాంగ్ రూముల ఏర్పాటు, తదితర అంశాలను అధి కారులు సమన్వ యం తో పనిచేసి తమ విధులను నిర్వర్తించాలని సూచించారు.ఈ సమావేశంలో జడ్పీ సీఈఓ ప్రభాకర్ రెడ్డి,ఆర్డీఓ లు రేణుక శివయ్య,సృజన, డిటిసి బసిరెడ్డి, హౌసింగ్ పీడీ పద్మనాభం,డీఈఓ విజయేంద్ర రావు, డ్వామా పిడి గంగా భవాని, ఎల్డీఎం శేష గిరిరావు,సిపిఓ ఉమాదేవి, డిపిఓ లక్ష్మి, ఐసిడిఎస్ పిడి నాగ శైలజ, చిత్తూరు కమిషనర్ అరుణ సంబంధిత శాఖలకు చెందిన అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రయాణీకుల సమస్యల పరిష్కారంలో ఆర్టీసీ మీన వేషాలు

విశాలాంధ్ర-పలమనేరు:పలమనేరు పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో ఏపీఎస్ఆర్టీసీ డిపో మేనేజర్కు సర్వీసుల పునరుద్ధరణ కొరకు మెమోరాండం అందజేశారు. పలమనేరు ఆర్టిసి డిపో నుండి పలు నగరాలకు ఎక్స్ప్రెస్ సర్వీసులు నడిచేవి కానీ ప్రస్తుతము పల్లె వెలుగు బస్సులు మాత్రం మిగిలినవి ఎక్స్ప్రెస్ సర్వీసులు సింహభాగం పక్క డిపోలకు తరలిపోయాయి. పలమనేరు నుండి తిరుపతి రుయా హాస్పిటల్, వేలూరు సీఎంసి చికిత్స కొరకు వెళ్ళుటకు ఉదయం 5 గంటలకు ఏపీఎస్ఆర్టీసీ బస్సులు ఉండేవి. కానీ వాటిని కూడా రద్దు పరినారు. అలాగే బెంగళూరు హైదరాబాదు విజయవాడ వెళ్ళుటకు బస్సు సర్వీసులు లేవు. కానీ కుప్పం తెలంగాణ నుండి ప్రైవేట్ సర్వీసులు పలమనేరు నుండి నడుపుతున్నారు. కానీ ఇంతకుముందు ఈ సర్వీసు లు పలమనేరు డిపో నుండి నడిచేవి. పలమనేరు డిపోకు మాత్రం నష్టాలు వస్తున్నాయి. కానీ ఇతర డిపోలకు ప్రవేట్ సర్వీసులు మాత్రం లాభాలు ఎలా వస్తున్నాయి. ఈ విధంగా పలమనేరు ఏపీఎస్ఆర్టీసీని నిర్వీర్యం చేస్తున్నారని ఏపీఎస్ఆర్టీసీ డిపో మేనేజర్ కు పిపిఎస్ సభ్యులు నిరసన తెలిపారు. శివరాత్రి తరువాత కావాల్సిన బస్ సర్వీసులు నడపని ఎడల పలమనేరు పరిరక్షణ సమితి ద్వారా ధర్నాలు, రాస్తారోకోలు చేస్తామని హెచ్చరించారు.అలాగే ఆర్టీసీకి సంబంధిత అధికారులకు మెయిల్ ద్వారా వాట్సాప్ ద్వారా పంపే ఉద్యమాన్ని ప్రారంభిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పలమనేరు పరిరక్షణ సమితి అధ్యక్షులు సుబ్రహ్మణ్యం పిళ్ళై, జాయింట్ సెక్రెటరీ టి .దేవరాజులు, దొరస్వామి, సన్నీరాజు, బాబునాయుడు, నారాయణప్ప, రామచంద్ర ,సుకుమార్, సంపంగి, సుబ్రహ్మణ్యం, గుణశేఖర్ ,మురళి దవనముని ,వెంకటేశు, సాంబయ్య, రమణ, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

విద్యావ్యవస్థకు దిక్కెవరు...?

- ఆరు మాసాలుగా మండల విద్యాధికారి లేని వైనం
- అనధికారికంగా విద్యా వాలంటీర్ల నియామకం

విశాలాంధ్ర-వెదురుకుప్పం:రాష్ట్ర ప్రభుత్వం విద్యవైద్య రంగాలు రెండు కళ్ళు లా భావించి అభివృద్ధి చెయ్యాలనే సంకల్పం తో నాడు నేడు ద్వారా పాఠశాలల అభివృద్ధి, జగనన్న గోరుముద్ద,అమ్మఒడి వంటి ప్రయోజనాలతో విద్యావ్యవస్థను మెరుగుపరచడానికి సంకల్పించింది. కాగా ఎప్పటికప్పుడు ప్రభుత్వ యంత్రాంగం మండల స్థాయి అధికారులకు దిశానిర్దేశాలు చేస్తున్నప్పటికీ కొన్ని చోట్ల ప్రభుత్వ లక్ష్యం అభాసుపాలవుతోంది.ఇందుకు ఉదాహరణ అస్తవ్యస్తంగా తయారయిన వెదురుకుప్పం మండలంలోని విద్యావ్యవస్థ. వివరాల్లోకి వెళితే.. మండలంలోని ప్రాథమిక పాఠశాలలు 66 ఉన్నాయి.ప్రాథమికోన్నత పాఠశాలలు 5 ఉన్నాయి.సుమారు 2257 మంది విద్యార్థులు వున్నారు.ఈ నేపథ్యంలో రెగ్యులర్ ఎంఈఓ పోస్ట్ ఖాళీగా ఉంది. కార్వేటినగరం మండల విద్యాశాఖ అధికారి కి సెప్టెంబర్ 2022 నుంచి అదనపు బాధ్యతలు అప్పగించింది.అయితే అతని వ్యక్తిగత కారణాల తో సుమారు 6నెలలు గా వెదురుకుప్పం ఎంఆర్సీ కి రాలేదని చెబుతున్నారు. ఇక్కడ రెగ్యులర్ విద్యాశాఖాధికారి లేకపోవడంతో ఉపాధ్యాయుల హాజరు మానిటరింగ్ సిస్టం పూర్తిగా పనిచేయదు. అలాగే పర్యవేక్షణ చెయ్యడానికి వెళ్ళలేదు.దీంతో సిబ్బంది పనితీరు పర్యవేక్షణ లేక ఎవరికివారే యమునాతీరులా వ్యవహరిస్తున్నారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అజమాయిషీ లేకపోవడం వల్ల కొందరు ఉపాధ్యాయులు నిబంధనలు ఉల్లంఘించి సొంత నిర్ణయాలతో విద్యా వాలంటీర్లను నియమించుకుని విద్యాబోధన చేయిస్తున్నారు.ఈ క్రమంలో తిరుమలయ్య పల్లి పంచాయితీ వేణుగోపాల పురం ప్రాథమిక పాఠశాలలో 42 మంది విద్యార్థులు వున్నారు.ఇద్దరు ఉపాధ్యాయులు పనిచేస్తున్నారు.వీరు అదనంగా ఒక విద్యావాలంటీర్ని నియమించుకున్నారు.అలాగే అగ్గిచేనుపల్లి ప్రాథమిక పాఠశాలలో 49 మంది విద్యార్థులు, ఇద్దరు ఉపాధ్యాయులు వున్నారు.ఇక్కడ ఇద్దరు విద్యా వలంటీర్లను నియమించుకోవడం గమనార్హం. మాంబేడు పంచాయతీ వేణుగోపాల పురం లో ఒక విద్యావలంటీర్ ను నియమించుకున్నట్లు స్థానికులు చెప్పారు.ఉపాధ్యాయులు హాజరు గుర్తింపు యాప్ పర్యవేక్షణ సిస్టమ్ లేని కారణంగా ఇష్టానుసారం గా కొందరు వ్యవహరిస్తున్నారని తెలుస్తోంది.అదేవిధంగా కొమరగుంట పంచాయతీ సద్దికూళ్ళ పల్లి ప్రాథమిక పాఠశాలలో మంగళవారం టీచర్ పూర్తిగా రాలేదు.సీఆర్పీలు ప్రధానంగా బడి ఈడు పిల్లలు,బడి బయట పిల్లలని పాఠశాలలో చేర్పించాలి. ప్రభుత్వం అందించే ప్రయోజనాలు పై పర్యవేక్షణ. ఉపాధ్యాయులు హాజరు తదితర బాధ్యతలు నిర్వహించాల్సివుంది. అయితే సెలవుపై వెళ్లిన ఉపాధ్యాయులకు రిలీవర్లుగా పనిచేస్తు న్నారు. ఏదిఏమైనా పర్యవేక్షణ కొరవడి మండలంలో విద్యావ్యవస్థ క్రమశిక్షణ గా సాగడం లేదని పలువురు వాపోతున్నారు. నియమనిబంధ నలకు తిలోదకాలిచ్చి ప్రభుత్వ ఆశయాలకు గండికొడుతున్నారని మండల ప్రజానీకం వాపోతున్నారు.ఇదే విషయమై జిల్లా విద్యాశాఖ అధికారి విజయేంద్ర వర్మ వివరణ కోరగా ఇంచార్జి మండల విద్యా శాఖ అధికారి విజయ్ కుమార్ వెదురుకుప్పం లో అదనపు బాధ్యతల్లో వున్నారు.విధుల విషయంలో వివరణ కొరతాం.ఎట్టి పరిస్థితుల్లోను విద్యా వాలంటీర్‌లను ఉపాధ్యాయులు నియమించ కూడదు.ఉపాధ్యాయుల పనితీరు,హాజరు పై నివేదిక కోరి తదుపరిచర్యలు తీసుకుంటాం అన్నారు.

తొలగిన బ్యానర్లు, జెండాలు...

విశాలాంధ్ర వార్తకు స్పందన...

విశాలాంధ్ర - వి. కోట: శాసన మండలి ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా కోడ్ అమల్లోకి వచ్చినా మండలంలో వివిధ పార్టీల బ్యానర్లు, జెండాలు ఎక్కడ పడితే అక్కడ విచ్చల విడిగా దర్శనమిస్తున్నాయని మంగళవారం విశాలాంధ్ర పత్రికలో వచ్చిన వార్త పై స్పందించిన ఎంపీడీవో బాలాజీ సత్వరం చర్యలకు సిద్ధమయ్యారు. దీంతో మండలంలోని అనేక ప్రాంతాల్లో ఉన్న బ్యానర్లు, జెండాలను తొలగించారు.

భ్రమరాంబిక మల్లికార్జున స్వామికి పట్టు వస్త్రాల సమర్పణ

విశాలాంధ్ర - ఐరాల : శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి దేవస్థానం శ్రీశైలం లో మహాశివరాత్రి బ్రహ్మో త్సవాల సంద ర్భంగా మంగళవారం ఉదయం స్వయంభు వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం కాణిపాకం తరుపున ఆలయ చైర్మన్ మోహన్ రెడ్డి మరియు ఈవో వెంకటేశు కుటుంబ సమేతంగా స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో శ్రీశైలం దేవస్థానం చైర్మన్ చక్రపాణి రెడ్డి, ఈవో లవన్న, కాణిపాకం బోర్డు సభ్యులు అనిత, రామసుబ్బమ్మ, పర్యవేక్షకులు కోదండ పాణి, టెంపుల్ ఇన్స్పెక్టర్ బాలాజీ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

సైకిల్ తొక్కడం వల్ల ఆరోగ్యంగా ఉంటారు

మెడికల్ ఆఫీసర్లు ప్రవీణ్ కుమార్, పూర్ణ లత

విశాలాంధ్ర - ఐరాల : ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పిలుపు మేరకు ఐరాల మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్స్ ప్రవీణ్ కుమార్ మరియు పూర్ణ లత ఆధ్వర్యంలో ఏఎన్ఎంలు, ఆశ వర్కర్స్, వైద్య సిబ్బంది ఐరాల పుర వీధుల్లో సైకిళ్లు తొక్కుతూ వ్యాయామం చేద్దాం దృఢంగా ఉందాం, ఒత్తిడిని జయిద్దాం, బి.పి.నియంత్రిద్దాం, గుండె జబ్బులు నివారిద్దాం, సైక్లింగ్ చేద్దాం ఉల్లాసంగా ఉందాం, అధిక కేలరీలను కరిగిద్దాం, క్యాన్సర్ ను ఓడిద్దాం, గుండె జబ్బులు నివారిద్దాం, మనసుకు ప్రశాంతనిద్దాం. అని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సై వెంకటేశ్వర్లు,సిహెచ్ఓ సుగుణ, హెల్త్ అసిస్టెంట్ సుధాకర్, వైద్య సిబ్బంది ఉమాపతి, రాజేంద్ర, ఏఎన్ఎమ్ లు, ఆశ వర్కర్లు మరియు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

టీబీ పేషెంట్లకు పోషకాహార కిట్లు పంపిణీ

విశాలాంధ్ర - ఐరాల : ప్రధానమంత్రి పిలుపుమేరకు టీ.బీ .యుక్త అభియాన్ ద్వారా ఐరాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద రీడ్స్ సంస్థ చైర్మన్ తియో సహకారంతో హాయ్ రాల మండలం లోని టీబి పేషెంట్స్ కు నెల రోజులకు సరిపడు పోషకాహారం కిట్లను మెడికల్ ఆఫీసర్ ప్రవీణ్ కుమార్ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ టీవీ పేషెంట్లకు పోషకాహార కిట్లను వలన త్వరగా శక్తిని పొంది, టీబీ నుండి విముక్తులు కావాలని కోరారు. అలాగే రీడ్స్ స్వచ్ఛంద సంస్థ కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోఆర్డినేటర్ కోదండపాణి, జిల్లా ఆర్గనైజర్ భైలాస్ మాజీ రీడ్స్ కోఆర్డినేటర్ రాజేంద్ర, సి.హెచ్.ఓ .సుగుణ, ఏఎన్ఎంలు మరియు ఆశ వర్కర్స్ పాల్గొన్నారు.

ఈ నెల 19న జాతీయ తెలుగు రచయితల సదస్సు

విశాలాంధ్ర-పలమనేరు: ఈనెల 19వ తేదీ ఆదివారం తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి ఆధ్వర్యంలో జాతీయ తెలుగు రచయితల సదస్సు నిర్వహిస్తున్నట్లు సంస్థ అధ్యక్షులు పి తులసినాథం నాయుడు తెలిపారు. రానున్న అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవంను పురస్కరించుకుని ముందస్తుగా కళామందిరంలో జరిగే ఈ కార్యక్రమంలో వివిధ జిల్లాల నుంచి 100 మంది రచయితలు,కవులు పాల్గొంటున్నట్లు తెలిపారు. తెలుగు భాషారక్షణకు మీరేం చేయగలరు అనే అంశం మీద చర్చించనున్నట్లు తెలిపారు. ఉదయం తొమ్మిది గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు చర్చ జరుగుతుందన్నారు. అనంతరంరచయితలు అందరికిసత్కారం చేయనున్నట్లు తెలిపారు.

కర్ణాటక మద్యం స్వాధీనం:ఇరువురు అరెస్ట్,ఆటో సీజ్

చౌడేపల్లె - విశాలాంధ్ర : అక్రమంగా కర్ణాటక మద్యాన్ని తరలిస్తున్న ఇరువురు నిందితులను చౌడేపల్లె పోలీసులు మంగళవారం అరెస్టు చేశారు.ఎస్.ఐ.రవికుమార్ కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి.కర్ణాటక అక్రమ మద్యం రవాణా,విక్రయాలపై అందిన ముందస్తు సమాచారం మేరకు తమ సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించామన్నారు. ఇందులో భాగంగా పలమనేరు నియోజకవర్గం,బైరెడ్డిపల్లి మండలం, ధర్మపురి పంచాయతీ,మేకల నాగిరెడ్డిపల్లెకి చెందిన ఎం.వెంకటేష్ కుమారుడు ఎం.నాగరాజు (32),చౌడేపల్లి మండలం,శెట్టిపేట పంచాయతీ, మేకల చిన్నేపల్లికి చెందిన లేట్ ఇ.కుమార్ భార్య ఇ.లత (32)లు వీరిరువురు ఏపీ39టీసీ3733 అనే నెంబర్ గల ఆటోలో కర్ణాటక మద్యాన్ని తరలిస్తుండగా బోయకొండ ఆర్చ్ వద్ద అదుపులోకి తీసుకున్నామన్నారు. వారి వద్ద నుండి రూ.16,116 విలువైన 90 ఎం.ఎల్ పరిమాణం కలిగిన 576 కర్ణాటక సిల్వర్ కప్ టెట్రా మద్యం ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నామన్నారు.అనంతరం నిందితులపై కేసు నమోదు,అరెస్టు చేసి రిమాండుకు తరలించామన్నారు.అదేవిధంగా ఆటోను సీజ్ చేసి స్టేషనులో ఉంచమన్నారు.ఈ దాడిలో పోలీసు సిబ్బంది పాల్గొన్నట్లు ఎస్.ఐ.రవి కుమార్ వెల్లడించారు.

పెండింగ్ జీతాలు మంజురు చేయాలి

విశాలాంధ్ర - కార్వేటినగరం : కార్వేటినగరం మండలం ఏఐటియుసి ఆధ్వర్యంలో స్వచ్ఛభారత కార్మికులకు పెండింగ్ ఉన్న జీతాలు ఇవ్వాలని గుర్తింపు కార్డులు ఇవ్వాలని తదితర అంశాల పైన మంగళవారం నిరసన కార్యక్రమం చేసి ఎంపీడీవోకి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి మార్కండేయులు స్వచ్ఛభారత్ వర్కర్స్ యూనియన్ జిల్లా ట్రెజరర్ ఎస్ రమేష్ బాబు ఏఐటీయూసీ జిల్లా సమితి సభ్యులు ఎస్ జయ కుమారి కార్మికులు దాము మునిరాజులు మునెమ్మ నిర్మల నాగమ్మ తదితరులు పాల్గొన్నారు. జీతాలు త్వరగా చెల్లించకపోతే ఏఐటీయూసీ ఆధ్వర్యంలో అన్ని కార్మిక సంఘాలను కలుపుకొని చలో కలెక్టర్ కార్యాలయం దగ్గర ధర్నా చేస్తామని హెచ్చరించారు.

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

విశాలాంధ్ర-పాలసముద్రం: విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని ఎంఈఓ రాజేంద్రప్రసాద్ అన్నారు మండలంలోని తిరుమల రాజుపురం పాఠశాలలో మంగళవారం నాడు ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పథకాల్లో జగనన్న గోరుముద్ద ఒకటి అని ఈ పథక లక్ష్యం విద్యార్థులకు పౌష్టిక ఆహారం అందించడమే లక్ష్యమని ఆయన అన్నారు. తరువాత విద్యార్థులతో మాట్లాడుతూ ఉపాధ్యాయుల బోధన గురించి పాఠశాలలో సౌకర్యాలు గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యా యులు తదితరులు పాల్గొన్నారు.

బంగారమ్మ ఆలయంలో ప్రత్యేక అభిషేకాలు పూజలు

విశాలాంధ్ర కార్వేటినగరం : కార్వేటి నగరంలోనే శ్రీ బంగారమ్మ ఆలయంలో మంగళవారం ఉదయం అభిషేకము ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారిని ప్రత్యేక పుష్పాలతో అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. ఈ సందర్భంగా వివిధ గ్రామాల నుండి భక్తులు మొక్కుబడులు తీర్చుకున్నారు. భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు. భక్తురాలు కేజీ కర్పూరం ముట్టించి ముక్కు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు కే ప్రసాద్, ఉపాధ్యక్షులు రంగనాథ్ మొద లి, కార్యదర్శి చంద్రశేఖర్ పిల్లె భక్తులు తదితరులు పాల్గొన్నారు.

బడి ఈడు పిల్లలు బడిలోనే ఉండాలి

విశాలాంధ్ర- పులిచెర్ల-కల్లూరు: బడి బయట పిల్లలు బడిలోనే ఉండాలని ఎంఈఓ సిద్ధరామయ్య అన్నారు. పులిచెర్ల ఎంపిడిఓ కార్యాలయంలో మంగళ వారం బడి బయట పిల్లల సర్వే పై సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎంఈఓ మాట్లాడుతూ మండలంలో బడి ఈడు పిల్లలు బడిలోనే ఉండే విధంగా అన్ని చర్యలు చేపట్టాలని, ప్రతి ఒక్కరూ గ్రామాలలో ఇంటింటికి వెళ్లి బడి ఈడు పిల్లలను గుర్తించాలన్నారు. బడి బయట పిల్లల తల్లిదండ్రులకు విద్య యొక్క ఆవశ్యకత, విద్యాభివృద్ధికి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల గురించి సమగ్రంగా వివరించాలని అన్నారు. ఎట్టి పరిస్థితిలోనూ బడి ఈడు పిల్లలు బడి బయట ఉండకూడదని , సర్వేను సమగ్రంగా నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎంలు ,పంచాయతీ కార్యదర్శులు, వీఆర్వోలు, వెల్ఫేర్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

మెడికల్ క్యాంప్ ఏర్పాటు

పలమనేరు విశా లాంధ్ర: గంగవరం మండ లంలోని పత్తికొండ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మంగళవారం పలమనేరు పట్టణానికి చెందిన రాజా మెడికల్ షాప్ సేగు మెడికల్ షాప్ వారి సంయుక్త ఆధ్వర్యంలో పిఇఎస్ డాక్టర్స్ సహకారంతో మెగా మెడికల్ క్యాంపును నిర్వహించడం జరిగింది. ఇందులో అదే గ్రామానికి చెందిన పేద ప్రజలు వివిధ రకాల జబ్బులతో బాధపడుతున్న వారు చికిత్సలు నిర్వహించుకున్నారు. వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. రాజా మెడికల్ చేగు మెడికల్ వారి సొంత గ్రామమైన పత్తికొండలో మెడికల్ క్యాంపు నిర్వహించడం చాలా సంతోషదగ్గ విషయమని తెలిపారు. ఇంకను ఎన్నో సేవా కార్యక్రమాలు వారు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ రవి, జోన్ చైర్మన్ ప్రకాష్, మాజీ చైర్మన్ శ్రీపురం సత్యనారాయణ, పు గలేందు, మధుసూదన్ రెడ్డి, మాజీ ప్రెసిడెంట్ జయశంకర్, లైన్స్ క్లబ్ సభ్యులు బ్యాంక్ మేనేజర్ వేణుగోపాల్ గుప్తా, శివ శంకర్, మాజీ ఇండియన్ బ్యాంక్ మేనేజర్ సత్యనారాయణ, చంద్రశేఖర్ హెచ్ఎం గ్రామస్తులు పాల్గొన్నారు.

సైనికుల త్యాగాలు మరువలేనివి

విశాలాంధ్ర -పులిచెర్ల కల్లూరు:- దేశం కోసం ప్రాణాలర్పించిన సైనికుల త్యాగాలు మరువలేనివని కరస్పాండెంట్ సురేష్ బాబు అన్నారు. పులిచెర్ల మండలం కల్లూరు విఆర్ఆర్ కళాశాలలో మంగళవారం 2019 సంవత్సరం శ్రీనగర్ జమ్మూ రహదారిలో పుల్వామా దగ్గర జరిగిన తీవ్రవాదుల దాడిలో ప్రాణాలు కోల్పోయి అమరవీరులైన సైనికులకు కొవ్వొత్తులతో నివాళులర్పించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే విద్యార్థులు దేశ భక్తిని పెంపొందించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్రీడా విభాగం అధ్యక్షులు మహమ్మద్ అలీ, ఎన్ఎస్ఎస్ విద్యార్థులు, లియో క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర

తిరుపతి జిల్లా

సీవో మునీశ్వరిని సస్పెండ్ చేయాలి:సిపిఐ

విశాలాంధ్ర - తిరుపతి : నిబంధనలకు విరుద్ధంగా అర్ధరాత్రి ఓ యువతికి అబార్షన్ చేసేందుకు ప్రయత్నించిన సీవో మునీశ్వరిని సస్పెండ్ చేయాలని సిపిఐ నగర కార్యదర్శి జిల్లా విశ్వనాథ్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పోస్టల్ కాలనీలోని ప్రభుత్వ అర్బన్ హెల్త్ సెంటర్ లో సీవో స్థాయి అధికారిగా పనిచేస్తున్న మునీశ్వరి ప్రైవేట్ క్లినిక్ ఏర్పాటు చేసుకొని యుపిహెచ్‌సికి వచ్చే వారితో సాన్నిహిత్యం పెంచుకొని, ఈ హాస్పిటల్లో సరిగా చూడరని తన క్లినిక్ వస్తే మంచి వైద్యం అందుతుందని అక్కడికి వైద్యం కోసం వచ్చేవారికి నమ్మబలికేది. ఈ క్రమంలో వైద్యురాలి అవతారం ఎత్తి అబార్షన్లు, కాన్పులు చేయడం ప్రారంభించిందని ఆయన అన్నారు. ఫిబ్రవరి 4వ తేదీ శనివారం అర్ధరాత్రి 11 గంటల సమయంలో తన ప్రైవేట్ క్లినిక్ నందు అబార్షన్ కు అంత సిద్ధం చేసుకుని, అర్ధరాత్రి క్లినిక్ తలుపు మూసి లోపల చికిత్స ప్రారంభించిందని ఆయన అన్నారు. అనంతరం లోపల నుండి అరుపులు వినిపించడంతో స్థానికులు మా దృష్టికి తీసుకురావడంతో వెంటనే క్లినిక్ వద్దకు వెళ్లి ఆమె చేస్తున్న తప్పుడు విధానాలను మానుకోవాలని పార్టీ నాయకత్వం అంత కూడా ఆమెను మందలించాడం జరిగిందనీ అదేవిధంగా అక్కడికి చేరుకున్న ఈస్ట్ పోలీసు సిబ్బందికి అక్కడ ఉన్నటువంటి వారి వివరాలను కూడా తెలియపరచడం జరిగిందన్నారు. స్థానికంగా ఉన్నటువంటి వారందరినీ సంప్రదించిన తర్వాత గత కొన్ని సంవత్సరాలుగా యూపీహెచ్ సెంటర్ లోని ప్రభుత్వ ఆసుపత్రికి సంబంధించిన మెడిసిన్స్ అన్ని తన ప్రైవేట్ క్లినిక్ లో వాడడానికి ఉపయోగిస్తుందని అదేవిధంగా యుపిహెచ్ లో పనిచేస్తున్న ఆశా వర్కర్లను కూడా ఈ తప్పుడు పనులకు వారిని ఉపయోగించుకుంటుందని అన్నారు. డి ఎం హెచ్ ఓ ఈమెపై వేసిన కమిటీలో తనకు అనుకూలంగా ఉన్న నలుగురు వ్యక్తుల దగ్గర తనకు అనుకూలంగా రాసుకొని ఆఫీస్ నందు కమిటీకి తెలియపరచడం జరిగిందని అన్నారు . జిల్లా కలెక్టర్ , డి.ఎం. అండ్ హెచ్. ఓ వెంటనే సీఓ మునీశ్వరిని సస్పెండ్ చేయాలని కోరారు. లేని పక్షంలో సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక ప్రజానీకాన్ని కలుపుకొని ఉద్యమిస్తామని అధికారులకు హెచ్చరిక జారీ చేశారు.

ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళండి



విశాలాంధ్ర-తొట్టంబేడు: ఉపాధ్యాయుల అపరిష్కృత సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసికెళ్ళాలని ఏపీటీఎఫ్ మండల నాయకులు తొట్టంబేడు తహశీల్దారు ఎర్రంరెడ్డి సుధీర్ రెడ్డికి విన్నవించారు. ఈ మేరకు వారు మంగళవారం తహసీల్దారుకు వినతిపత్రం సమర్పించారు. దీర్ఘకాలికంగా పెండింగ్ లో ఉన్న సీపీఎస్, డీఏ బకాయిలు, బదిలీలు, ఇతర ఆర్థిక అంశాల సమస్యల పరిష్కారానికి సహకరించాలని వారు కోరారు. లేదంటే రాష్ట్ర శాఖ పిలుపు మేరకు దశల వారీగా ఉద్యమ కార్యాచారణ ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో ఏపీటీఎఫ్ నాయకులు కయ్యూరి బాలసుబ్రహ్మణ్యం, మునిరాజా, క్రిష్ణయ్య, పెరుమాళ్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమ కిట్లు పంపిణీ



విశాలాంధ్ర- సత్యవేడు: సత్యవేడు మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం కిట్లను పలువురు సచివాలయ కన్వీనర్లకు వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ సుశీల్ కుమార్ రెడ్డి పంపిణీ చేశారు.మంగళవారం ఆయన వైఎస్ఆర్సిపి మండల నాయకులు మాస్టర్ స్కూల్ అధినేత చంద్రశేఖర్ రెడ్డితో కలిసి కిట్లను పంపిణీ చేయడం జరిగింది.రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలు,కార్యక్రమాలను మరింత విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లడాలన్న ఉద్దేశంతో మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం కిట్ల పంపిణీకి శ్రీకారం చుట్టింది.ఇందులో భాగంగానే సచివాలయ మండల కన్వీనర్ సోమశేఖర్ ఆధ్వర్యంలో పలువురు సచివాలయ కన్వీనర్లకు వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ సుశీల్ కుమార్ రెడ్డి కిట్లను అందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమకిట్లను సచివాలయ పరిధిలో ఆయా గృహ సారుదులకు సంబంధిత కన్వీనర్లు అందించాలన్నారు.తదనంతరం గ్రామవాలంటీర్ల సహాయంతో గృహసారథులు ప్రతి గడప తొక్కి ప్రభుత్వ కార్యక్రమాలు,సంక్షేమ పథకాలు వివరించి వారి ఆమోదంతో మా నమ్మకం నువ్వే జగన్ స్టిక్కర్లను అతికించాలన్నారు.స్టిక్కర్తో పాటు మొబైల్ స్టిక్కర్, బ్యాడ్జీలు కూడా అందించడం జరిగింది అన్నారు.ఈ కార్యక్రమంలో సచివాలయ మండల కన్వీనర్ సోమశేఖర్,కన్వీనర్లు ఎంపీ రవి,మనీ,చిన్నబ్బ, టెంకాయల కిష్టయ్య,నరేష్,సురేష్,మాణిక్యం,శ్రీధర్, సుకన్య తదితరులు పాల్గొన్నారు.

అరసం రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా చిన్నం పెంచలయ్య ఎన్నిక

హర్షం వ్యక్తం చేసిన ఎ పి ప్రజానాట్యమండలి



విశాలాంధ్ర - తిరుపతి : అరసం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గా ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిన్నం పెంచలయ్య ఎన్నికైన సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి తిరుపతి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు చింతా రవి , జింక నాగరాజు , సహాయ కార్యదర్శి దప్పు సూరి లు హర్షం వ్యక్తం చేశారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెనాలి పట్టణంలో అరసం 19వ రాష్ట్ర మహాసభలు ఫిబ్రవరి 11 , 12 రెండు రోజులు పాటు ఘనంగా నిర్వహించారు. జాతీయవాదం పేరుతో నయా దేశభక్తులు దళితులు ముస్లింలు క్రిస్టియన్ల పై నిరంకుశ దాడులు చేస్తున్నారు. సామ్రాజ్యవాద విష సంస్కృతిని ఈ దేశ ప్రజలపై రుద్దుతున్నారు. ఈ మతోన్మాద దాడులను ఎదుర్కోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఇందులో ఈ మహాసభలలో పలు తీర్మానాలు చేశారు. రాబోవు రోజులలో ఈ మతోన్మాదులు ఎదుర్కోవడానికి నూతన నాయకత్వాన్ని ఎన్నుకున్నారు. అందులో భాగంగా ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిన్నం పెంచలయ్యను అరసం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడుగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా తిరుపతి జిల్లా ప్రజానాట్యమండలి అధ్యక్ష కార్యదర్శులు చింతా రవి, జింకా నాగరాజు , సహాయ కార్యదర్శి దప్పు సూరి తదితరులు అభినందనలు తెలియజేశారు.

సైకిలింగ్‌తోనే ఆరోగ్యకర జీవితం: డాక్టర్లు

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : సైకిల్ తొక్కడం వలన జీవితం ఆరోగ్యకరంగా ఉంటుందని డాక్టర్లు తెలిపారు. శ్రీకాళహస్తి పట్టణంలో మంగళవారం సైక్లోథాన్ కార్యక్రమంలో భాగంగా యుపిహెచ్‌సి సాలిపేట, యుపిహెచ్‌సి భాస్కరపేట హాస్పిటల్స్ పరిధిలోగల ఆర్పీబీఎస్ జెడ్పి బాయ్స్ హై స్కూల్, మున్సిపల్ హై స్కూల్ భాస్కరపేట లో సైకిల్ తొక్కడం వల్ల ఉపయోగాలపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్లు మాట్లాడుతూ సైకిల్ తొక్కడం వల్ల శారీరకంగా ఉత్సహంగా ఉంటుందని, మానసిక ఒత్తిడి దూరమవుతుందని తెలిపారు. అలాగే శరీరంలో అధిక క్యాలరీరు ఖర్చు అవడం వల్ల అధిక బరువును నియంత్రించవచ్చునని, ఇవి కాకుండా సైకిల్ తొక్కడం వల్ల మరో ముఖ్య మైన ఉపయోగం కాన్సర్ రాకుండా ఉంటుంది, కాబట్టి వీలున్న ప్రతిఒక్కరు కూడా సైకిల్ తొక్కి ఆరోగ్యంగా జీవించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు జావీద్, మాధవ్, పాఠశాలల ప్రధానోపాధ్యాయురాలు రాజేశ్వరి, శ్రీదేవి, కమ్యూనిటీ ఆర్గనైజర్ వి.రేవతి, ఎ. సుజాత, ఎఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, స్కూల్ పిల్లలు పాల్గొన్నారు.

జ్ఞాన ప్రసూనాంబదేవికి మంగళ సూత్రం వితరణ



విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరస్వామి దేవేరి జ్ఞానప్రసూనాంబ అమ్మవారికి మంగళవారం చిత్తూరుకు చెందిన కాశీనాథన్ అనే భక్తుడు సుమారు రూ.2లక్షల విలువ చేసే 36గ్రాముల బంగారు మంగళ సూత్రం బహూకరించారు. ఆలయ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు, కార్య నిర్వహణాధికారి కేవీ సాగర్ బాబు ఈ మంగళ సూత్రం స్వీకరించారు. దాతకు కృతజ్ఞతలు తెలియచేసి దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం గురుదక్షిణామూర్తి సన్నిధిలో ఆలయ పండితులు ఆశీర్వచనం ఇచ్చారు. స్వామి అమ్మవార్ల జ్ఞాపిక, తీర్థ ప్రసాదాలు అందజేశారు.

బహిరంగ సమావేశాలకు అనుమతి తప్పనిసరి:కమిషనర్

విశాలాంధ్ర - తిరుపతి: మార్చి నెలలో పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో ఎన్నికల కోడ్ అమలులో ఉంది. మంగళవారం గూడూరు పట్టణంలోని ఆర్టీసీ డిపో, సాధుపేట, ఆసుపత్రిరోడు, బనిగి సాహెబ్ పేట తదితర ప్రాంతాల్లో రాజకీయ నాయకుల విగ్రహాలకు అధికారులు ముసుగు తొడిగారు. పలు చోట్ల ఫ్లెక్సీలు తొలగించారు. ఈ సందర్భంగా కమిషనర్ సాయినాథ్ మాట్లాడుతూ ఎన్నికల కోడ్ అమలులో ఉందన్నారు. ఇప్పటికే రాజకీయ నాయకుల విగ్రహాలకు ముసుగు వేశామన్నారు. చాలాచోట్ల ఫ్లెక్సీలు తొలగించామని తెలిపారు. బహిరంగ సభలు, సమావేశాలు నిర్వహించాలంటే ముందుగా అనుమతి తీసుకోవాలన్నారు. ఎన్నికల నియమావళిని అతిక్రమిస్తే చర్యలు తీసుకుంటామని వివరించారు.

రామాపురం ఎస్టీల భూములు కాపాడాలి

సిపిఐ జిల్లా కార్యదర్శి పి మురళి డిమాండ్

విశాలాంధ్ర- తిరుపతి : తిరుపతి నగర కేంద్రమైన మంగళవారం ఉదయం 11 గంటలకు వెంకటగిరి నియోజకవర్గ బాలయ్య పల్లి మండలం రామాపురం గ్రామంలో ఉన్నటువంటి ఎస్టీలతో కలిసి సిపిఐ నాయకత్వం తిరుపతి జిల్లా కలెక్టర్‌తో కలిసి మొమరాండం సమర్పించారు. అనంతరం సిపిఐ జిల్లా కార్యదర్శి పి మురళి మాట్లాడుతూ బాలయపల్లి మండలంలో ఉన్నటువంటి ఎస్టీ భూములు ఎస్టీలకే దక్కాలని అక్కడ ఉన్నటువంటి కొంతమంది ఆ స్థలంలో భారతం మెట్ట పెట్టాలని రెవిన్యూ వారిని ఒత్తిడి చేస్తూ ఉన్నారని 20 సంవత్సరాలుగా సాగు చేసుకున్నటువంటి భూమిలో ఇప్పుడు ఉన్నఫలంగా భారతం మిట్ట ఎందుకు పెడతారని ఆవేదన వ్యక్తం చెందారు అలాగే వెంకటగిరి నియోజకవర్గ పరిధిలో వెంకటగిరి ఫారెస్ట్ రేంజ్ పరిధిలో 2000 ప్లాంటేషన్లు పెండింగ్ ఉన్న ఫారెస్ట్ అధికారులు దున్నపోతుపై వర్షం వస్తున్నట్లుగా వ్యవహరిస్తా ఉన్నారని కోట్ల రూపాయలు ఫారెస్ట్ భూమిలో పంట నష్టం వస్తున్నా కనీసం సూపిస్తున్నట్టుగా వ్యవహరిస్తూ మద్దతు ధర లేనందున మేము కటింగ్ ఆర్డర్ ఇవ్వలేదని ఫారెస్ట్ అధికారులు చెప్పడం సిగ్గుచేటని 20 సంవత్సరాలుగా కటింగ్ ఆర్డర్ ఇవ్వకపోవడంతో ఫారెస్ట్ ఆదాయం కోట్ల రూపాయల నష్టం వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు అదేవిధంగా బసవాయిగుంట పరిధిలో ఫారెస్ట్ భూములు 620 ఎకరాలు భూకబ్జాదారులు కబ్జా చేసిన ఫారెస్ట్ అధికారులు పట్టించకపోవడం బాధాకరమని అన్నారు 2005లో వెంకటగిరి మండలం ఎండి కండ్రిగలో ఎస్టీలకు పది మందికి ప్రభుత్వం పట్టాలు ఇచ్చిన ఆ భూములో ఎస్టీలు సాగు చేసుకోవడం కోసం వెళితే అక్కడ మాత్రం ఫారెస్ట్ అధికారులు ఎస్టీలను బెదిరించి భూముల్లోకి వెళ్ళనీయకుండా చేయడం ఎంతవరకు సమంజస్వని ప్రభుత్వం పట్టా పాసుబుక్కు అలాగే ఎస్టి కోటాలో బోర్లు కరెంటు సౌకర్యం కల్ పించి ఎస్టీలకు లోన్ ఇచ్చిన భూములకు కూడా అనుమతించరాదు చెప్పడం ఎంతవరకు సమంజసం అని ఒకపక్క ఫారెస్ట్ భూమిని పెత్తందారులు భూకబ్జాదారులు కబ్జా చేసినటువంటి భూమిని కాపాడమంటే దాని జోలికి పోరు కానీ పేదలు ఒకే కరకర దున్నుకొనటువంటి భూముల్లోకి వెళ్లి ఫారెస్ట్ అధికారుల దౌర్జన్యం చేయడం సరే ఇది కాదనన్నారు వెంకటగిరి రేంజ్ లో 40 వసంరక్షణ సమితి సభ్యులకు తక్షణమే కట్టింగ్ ఆర్డర్ ఇచ్చి కోట్ల రూపాయల పంటని ప్రభుత్వానికి మరొక పక్క సమితి సభ్యులకు పంచే విధంగా ఆర్డర్స్ తేవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ప్రభుత్వ భూములు అన్యాయకృతం అవుతున్నట్టు కాపాడుకోవడం కోసం తిరుపతి జిల్లా కలెక్టర్ వారిని కలిసి భూ సమస్యపై వివరించామని ఈ సమస్య పైన జాయింట్ కలెక్టర్ ఆధ్వర్యంలో సర్వే నిర్వహించి పేదలకు న్యాయం చేసే విధంగా చర్యలు తీసుకుంటానని జిల్లా కలెక్టర్ హామీ ఇవ్వడం జరిగింది. ఈ సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కే రాధాకృష్ణ సిపిఐ నగర కార్యదర్శి జె విశ్వనాథం వెంకటగిరి నియోజకవర్గ కార్యదర్శి చెంగయ్య మహిళా సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు జయలక్ష్మి మహిళా సంఘం జిల్లా కార్యదర్శి నదియా పాల్గొన్నారు.

ఉద్యోగులు క్రీడా నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలి

ఎపిఎస్ పిడిసిఎల్ సిఎండి కె. సంతోష రావు

విశాలాంధ్ర - తిరుపతి : విద్యుత్ ఉద్యోగులు వివిధ క్రీడల్లో నైపుణ్యాన్ని పెంపొందించుకోవాల్సిన అవసరం వుందని ఎపిఎస్ పిడిసిఎల్ చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ కె. సంతోష రావు పేర్కొన్నారు. తిరుపతిలో ఈనెల 14వతేదీ నుంచి 16వతేదీ వరకు మూడు రోజులపాటు జరిగే ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రిసిటీ కార్పొరేషన్స్ ఇంటర్ సర్కిల్ ఉమెన్ గేమ్స్ కల్చరల్ కాంపిటీషన్స్ టోర్నమెంట్ 2022-23 ప్రారంభ కార్యక్రమం సోమవారం ఎపిఎస్ పిడిసిఎల్ కార్పొరేట్ కార్యాలయ ఆవరణలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సిఎండి కె. సంతోషరావు మాట్లాడుతూ మహిళా ఉద్యోగులు ఒకవైపు ఇంటి బాధ్యతలు, మరోవైపు కార్యాలయంలో విధులు నిర్వహిస్తూ క్రీడల్లో పాల్గొనేందుకు సమయాన్ని కేటాయించడం అభినందనీయమని కొనియాడారు. క్రీడల్లో గెలుపు, ఓటములు సహజమే అయినప్పటికీ స్నేహపూరిత వాతావరణంలో గెలుపే లక్ష్యంగా పోటీల్లో పాల్గొనాలని సూచించారు. ఉద్యోగులు ఉల్లాసంగా పోటీల్లో పాల్గొంటూ ఆరోగ్యం, క్రమశిక్షణ, ఐకమత్యంతో విధులు నిర్వహిస్తూ వినియోగదారులకు మెరుగైన సేవలతో సంస్థ అభివృద్ధికి తమవంతు చేయూతనందించాలని కోరారు. ఈ సందర్భంగా డైరెక్టర్ (ఫైనాన్స్) వి.ఎన్. బాబు మాట్లాడుతూ ఉద్యోగులు క్రీడల్లో పాల్గొనే అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. క్రీడా స్ఫూర్తిని పెంపొందించుకుంటూ విధి నిర్వహణలో ఉద్యోగులు అత్యుత్తమ సేవలందించాలని కోరారు. ఉద్యోగులు సంపూర్ణ ఆరోగ్యంతో విధులు నిర్వహించడం ద్వారా సంస్థ అభివృద్ధి పథంలో పయనిస్తుందన్నారు. ఉద్యోగులు మానసిక ప్రశాంతతతో విధులు నిర్వహిస్తూ సంస్థకు మెరుగైన సేవలందించాలని కోరారు. అనంతరం డైరెక్టర్ (ప్రాజెక్ట్స్) కె. శివప్రసాద రెడ్డి మాట్లాడుతూ ఉద్యోగులు క్రీడలతో పోటీతత్వం ద్వారా బలహీనతల్ని అధిగమించేందుకు అవకాశం వుంటుందని తెలిపారు. క్రీడల్లో రాణించేందుకు ప్రతి ఒక్కరికీ క్రమశిక్షణ అవసరమన్నారు. క్రీడాకారులు ఉల్లాసంతో క్రీడల్లో పాల్గొంటూ, మనస్సు నిండా ఆనందాన్ని నింపుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో చీఫ్ జనరల్ మేనేజర్లు డి.ఎస్. వరకుమార్, డి.వి. చలపతి, కె. గురవయ్య, కె.ఆర్.ఎస్. ధర్మజ్ఞాని, కె. విజయ కుమార్ రెడ్డి, జాయింట్ సెక్రటరీ ఎ. రాధాజయశ్రీ, చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ కె. లావణ్య లక్ష్మి, జనరల్ మేనేజర్లు విఆర్కే రాజు, ఆదిశేషయ్య, జానకిరామ్, రమణాదేవి, సత్యనారాయణ, పద్మ, శారద, శోభావాలెంటీనా, తిరుపతి సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీర్, స్పోర్ట్స్ కౌన్సిల్ అధ్యక్షుడు ఎం. కృష్ణా రెడ్డి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, స్పోర్ట్స్ కౌన్సిల్ ప్రధాన కార్యదర్శి కె. వాసుదేవ రెడ్డి, స్పోర్ట్స్ ఆఫీసర్ కుమార వడివేలు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు వాసురెడ్డి, విజయన్, సురేష్, సుబ్బారావు, స్పోర్ట్స్, గేమ్స్ కార్యదర్శి పురుషోత్తం, సాంస్కృతిక కార్యదర్శి ఎం. జయచంద్ర, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

దళిత జడ్పీటీసీకి ఘోర అవమానం

చిల్లకూరులో ఘటన



విశాలాంధ్ర- తిరుపతి: 'అంటరానితనం మహాపాపం' అంటారు. భారత రాజ్యాంగం కూడా ఇదే చెబుతోంది. మనం ఇటీవలనే 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నాం. ప్రాథమిక హక్కులు గురించి పాలకులు గొప్పగా ఉపన్యసించారు. అస్పృశ్యతను అంతమొందించామని గొప్పలు చెప్పారు. అయితే ఇవన్నీ వట్టి మాటలే. సమాజంలో దళితుల పట్ల వివక్ష కొనసాగుతూనే ఉంది. ప్రస్తుతం వివక్ష తన రూపం మార్చుకుంది. ఇందుకు తిరుపతి జిల్లా చిల్లకూరు మండలంలో జరిగిన సంఘటనే నిలువెత్తు సాక్ష్యం. ఆదిపత్య కులాల వారు దళితుల పట్ల ఎలా వివక్ష చూపుతున్నారో ఈ సంఘటన మనకు తెలియచేస్తోంది. ఇందకు సంబంధించి బాధితుని కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. తిరుపతి జిల్లా గూడూరు నియోజకవర్గం చిల్లకూరు మండల అధికార పార్టీ జడ్పీటీసీగా దళిత వర్గానికి చెందిన మన్నెం శీనయ్య ఉన్నారు. ఈయన పదవి చేపట్టి దాదాపు మూడేళ్లు అవుతోంది. అయినా ఇంతవరకు ఆయనకు మండల పరిషత్ కార్యాలయంలో గది కానీ... కుర్చీ కానీ కేటాయించ లేదు. ఈ విషయాన్ని ఆయన ఇటీవల గూడూరు శాసనసభ్యులు వరప్రసాద్ దృష్టికి తీసుకెళ్లారు. దీంతో ఆయన వెంటనే స్పందించారు. అధికారులతో మాట్లాడి గది కేటాయించారు. ఎమ్మెల్యే వరప్రసాద్ స్వయంగా విలువైన కుర్చీ కూడా తీయించారు. ఆ కుర్చీని జడ్పీటీసీ శీనయ్య తనకు కేటాయించిన గదిలో వేసుకున్నాడు. ఈ విషయం స్థానిక వైసీపీ నేత ప్రవీణ్ రెడ్డికి తెలిసింది. వెంటనే ఆయన శీనయ్యను పిలిపించాడు. కులం గురించి అవమానంగా మాట్లాడాడు. పెగ్గి ఎక్కువైందా అంటూ నిలదీశాడు. తన అనుమతి లేకుండా కుర్చీలో ఎలా కూర్చుంటావో చూస్తానని హెచ్చరించాడు. శీనయ్య ఇందుకు భయపడి ఎమ్మెల్యే వరప్రసాద్ తనకు తెప్పించి ఇచ్చారని చెప్పారు. తనకు తెలియకుండా ఎమ్మెల్యేతో ఎలా మాట్లాడుతావని శీనయ్యను ప్రవీణ్ రెడ్డి బెదిరించారు. అంతటితో ఆయన ఊరుకోలేదు. శీనయ్యకు కేటాయిం చిన కుర్చీలో ఎవరూ లేని సమయంలో మూత్రం పోయించాడు. ఈ ఘటన మూడు రోజుల కిందట జరిగింది. సోమవారం కార్యాలయానికి వెళ్లిన శీనయ్య తన కుర్చీలో ఎవరో మూత్రం పోసినట్లు గుర్తించాడు. ఈ విషయం ఆయన స్థానిక అధికారుల దృష్టికి తీసుకెళ్లాడు. అయినా వారు ఎలాంటి చర్యలు తీసుకోలేదు. స్థానికంగా పోలీసులకు ఫిర్యాదు చేసినా ఫలితం లేక పోయింది. దీంతో ఆయన మంగళవారం తిరుపతి కలెక్టరుకు ఫిర్యాదు చేయాలని వచ్చాడు. కలెక్టరు వెంకట్రమణారెడ్డి అందుబాటులో లేక పోవడంతో తిరుపతి ఎస్పీ కార్యాలయానికి వెళ్లి ఫిర్యాదు చేశాడు. తనకు జరిగిన ఘోర అవమానంపై చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశాడు. ఈ ఘటనపై చర్యలు తీసుకుంటామని తిరుపతి ఎస్పీ కార్యాలయ పోలీసులు ఆయన హామీ ఇచ్చారు. ఈ ఘటన చాలా దురదృష్టకరమని దళిత సంఘాలు అంటున్నాయి. బాధ్యునిపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండు చేస్తున్నారు.

దాసుకుప్పం ప్రధానోపాధ్యాయురాలను సాగనంపండి

విచారణ కమిటీకి గ్రామ సర్పంచ్ రవి రెడ్డి వినతి



విశాలాంధ్ర- సత్యవేడు: సత్యవేడు మండలం దాసు కుప్పం జడ్పీ హైస్కూలు ప్రధానోపాధ్యాయురాలు జ్యోతి వంట మహిళ కార్మికుల పట్ల వ్యవహరిస్తున్న తీరు సక్రమంగా లేకపోవడంతో పాటు పిల్లల్లో క్రమశిక్షణ రాహిత్యం పెరిగిపోవడం వల్ల పాఠశాల హెచ్ హెచ్ఎంను ఇకనుంచి సాగనంపాలని గ్రామ సర్పంచ్ రవి రెడ్డి విన్నవించారు. వంట కార్మికుల సంబంధించి బ్యాంకు ఖాతా మార్పు,బిల్లులు చెల్లింపు వంటి వాటిపై హెచ్ఎం జ్యోతిపై వచ్చిన పలు ఆరోపలపై ముగ్గురు సభ్యుల అధికారుల కమిటీ మంగళవారం విచారణ జరిపారు.గూడూరు డిప్యూటీఈవో శివ ప్రకాష్ రెడ్డి, పుత్తూరు డిప్యూటీఈవో రఘురామయ్య,బుచ్చినాయుడు కండ్రిగ ఎంఈఓ రవీంద్రనాథ్ తదితరులు మంగళవారం జడ్పీ హై స్కూల్ కు చేరుకొని దీనిపై విచారణ చేశారు.ఈ సందర్భంగా పాఠశాల హెచ్ఎం జ్యోతి నిర్వహణ,వ్యవహార శైలి వివాదాస్పదంగా మారడంతో తక్షణమే బదిలీ చేయాలని సర్పంచ్ రవి రెడ్డి విన్నవించారు.విచారణ భాగంగా పాఠశాల హెచ్ఎం జ్యోతి పై వచ్చిన పలు ఆరోపణపై పాఠశాల పర్యవేక్షణ కమిటీ,సిఆర్పి,వంట మహిళా కార్మికులు, ఉపాధ్యాయులు, కంప్యూటర్ డేటా ఎంట్రీ ఆపరేటర్ తదితరుల నుంచి రాతపూర్వకంగా సమాధానాన్ని రాబట్టారు.ఈ నేపథ్యంలో ప్రతిరోజు తమపై అసభ్యకరంగా ప్రవర్తిస్తూ వంట సరుకు లకు సంబంధించి పిల్లలు తగ్గట్టు కోడిగుడ్లు,బియ్యం ఇవ్వడం లేదని వంట మహిళా కార్మికులు లీలావతి, సుశీలమ్మ,మల్లికమ్మ విచారణ కమిటీకి రాతపూర్వకంగా ఫిర్యాదు చేశారు.అలాగే మధ్యాహ్న భోజన పథకం సంబంధించి బ్యాంకు ఖాతా మార్పు చేయకపోవడంతో అప్పుల భారం పెరిగిందన్నారు. విద్యా సంబంధిత సమాచారాన్ని తెలపడానికి పాఠశాల హెచ్ఎం ను సంప్రదించిన చీర చీదరించు కుంటూ బండ బూతులు కూడా తిడుతున్నట్టు సంబంధిత సీఆర్పీ బాలకృష్ణ విచారణ కమిటీకి విన్నవించారు.మధ్యాహ్నం భోజన పథకం వివాదం,వంట కార్మికులను మార్చడం తదితర విషయాలను కనీసం తెలియజేయకుండా సంబంధిత హెచ్ఎం సంతకాలు తీసుకు న్నట్టు పిల్లల తల్లిదండ్రుల పర్యవేక్షణ కమిటీ రాతపూర్వకంగా విన్నవిం చారు. అలాగే పాఠశాల హెచ్ఎం జ్యోతి పై వచ్చిన ఆరోపణపై విచారణ కమిటీ సుదీర్ఘంగా విచారించి స్టేట్మెంట్లు తీసుకోవడం జరిగింది.అలాగే పాఠశాల ఉపాధ్యాయుల నుంచి కూడా రాతపూర్వ కంగా విచారణ కమిటీ స్టేట్మెంట్ తీసుకున్నట్లు సమాచారం.కాగా విచారణ కమిటీ మధ్యాహ్నం భోజనం పథకాలు సంబంధించి బ్యాంకు ఖాతా వివరాలు కూడా సేకరించినట్లు తెలిసింది. ప్రస్తుతం స్టేట్ బ్యాంకులో మధ్యాహ్నం భోజనానికి సంబంధించి ఇప్పటివరకు మూడు లక్షల 28 వేల రూపాయలు ఉన్నట్లు తేలింది.అయితే ప్రస్తుతం వంట చేస్తున్న మహిళా కార్మికుల పేరుపై ఖాతా మార్చడంలో సంబంధిత హెచ్ఎం జ్యోతి వివరిస్తున్న తీరు వల్ల వంట మహిళా కార్మికులు ప్రస్తుతం ప్రతిరోజు మధ్యాహ్నం భోజనం సిద్ధం చేయడానికి నానా తంటాలు పడాల్సి వస్తోంది.ఏదేమైనా దాసుకుప్పం ప్రధానోపాధ్యాయురాలు జ్యోతిని ఇక్కడి నుంచి బదిలీ చేయాలన్న అభిప్రాయం వ్యక్తమయ్యాయి.కాగా విచారణ కమిటీ నివేదికను జిల్లా విద్యాశాఖ అధికారికి అందజేయనున్నారు.

బిడ్డను అన్యాయంగా చంపేశారు

మైథిలీ హాస్పిటల్ ఎదుట బాధితుల ధర్నా

విశాలాంధ్ర - తిరుపతి : ఆరోగ్యంగా ఉన్న తన బిడ్డను అన్యాయంగా చంపేశారని ఓ తండ్రి తన కుటుంబ సభ్యులతో కలిసి మంగళవారం గూడూరు ఐసీఎస్ రోడ్డులోని మైథిలీ హాస్పిటల్ ఎదుట రోడ్డుపై బైఠాయించి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా బాధితుడు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఈ నెల 11వ తేదీన తన భార్య శివగామిని మగబిడ్డకు జన్మనిచ్చిందన్నారు. మైథిలీ హాస్పిటల్ లో చూపిస్తే బిడ్డ ఆరోగ్యంగానే ఉందని చెప్పారన్నారు. అయితే నెల్లూరులోని చిన్న పిల్లల వైద్యులకు చూపించాలని సూచించారన్నారు. ఈ లోగా మంగళవారం ముక్కుపచ్చలారని తన బిడ్డ

చనిపోయాడని,దీనికి మైథిలీ ఆస్పత్రి నిర్వాహకులు పూర్తి బాధ్యత వహించాలని, తనకు న్యాయం జరిగేంత వరకూ నిరసన కార్యక్రమం కొనసాగిస్తానని స్పష్టం చేశారు.

తెలుగుదేశం గూటికి కాంగ్రెస్ నేతలు

విశాలాంధ్ర- శ్రీకాళహస్తి: తెలుగుదేశం గూటికి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి దారా పాండు, తొట్టంబేడు మండల అధ్యక్షులు చెంగల్ రాయులు, రాజీవ్ నగర్ కు చెందిన శ్రీలత చేరారు. నారా లోకేష్ యువగళం పాదయాత్ర నేపథ్యంలో శ్రీకాళహస్తి పట్టణంలోని ఎన్టీఆర్ భవన్‌లో తెలుగుదేశం పార్టీ కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా శ్రీకాళహస్తి నియోజకవర్గం నియోజకవర్గం ఇన్ ఛార్జి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి సమక్షంలో దారా పాండు, చెంగల్రాయులు, శ్రీలత తమ అనుచరులతో కలసి తెలుగుదేశం పార్టీ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... రాబోయే ఎన్నికల్లో శ్రీకాళహస్తిలో బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి విజయానికి కృషి చేస్తామని చెప్పారు.

రుద్రాక్ష చెట్లకు గంగాధర్ శాస్త్రి ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : హోటల్ ఎంజీఎం గ్రాండ్ నందు రుద్రాక్ష చెట్లకు భగవద్గీత ఫౌండేషన్ వ్యవస్థాపకులు గంగాధర్ శాస్త్రి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల అంకురార్పణకు హైదరాబాదు నుండి శ్రీకాళహస్తికి విచ్చేసిన భగవద్గీత ఫౌండేషన్ వ్యవస్థాపకులు గంగాధర శాస్త్రి హోటల్ ఎంజీఎం గ్రాండ్ ప్రాంగణంలో ఉన్న 30 అడుగుల ఎత్తు గల రుద్రాక్ష పండ్లతో నిండి ఉన్న ప్రతి పది రుద్రాక్ష చెట్లకు ఎంజీఎం గ్రూప్ చైర్మన్ గుడ్లూరు మల్లికార్జున నాయుడు తో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గంగాధర శాస్త్రి మాట్లాడుతూ దక్షిణ కైలాసంగా పేరొందిన శ్రీకాళహస్తి క్షేత్ర సన్నిధిలో శివునికి ఎంతో ప్రీతిపాత్రమైన రుద్రాక్ష మొక్కలను పెంచి ఈరోజు వాటి ఫలాలను భక్తులకు ఉచితంగా అందజేయటం ఎంతో పుణ్యకార్యం అని, ఇదే మొదటిసారి రుద్రాక్ష చెట్లను చూడడం జరిగిందని, ఆ అదృష్టాన్ని కలిగించిన గుడ్లూరు మల్లికార్జున్ నాయుడుకి కృతజ్ఞతలు ఆశీర్వాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో వారు ఎంజీఎం హాస్పిటల్, ఎంజీఎం స్కూల్ ను సందర్శించారు. వారితోపాటు ఎంజీఎం గ్రూప్ డైరెక్టర్ గుడ్లూరు మయూర్, వారి తాతగారైన లింగం నాయుడు పల్లి, మాజీ సర్పంచ్ గుడ్లూరు చెంచు రామానాయుడు పాల్గొన్నారు.

ఘనంగా పాలేటి నాగార్జున జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-నాయుడుపేట: నాయుడుపేట మున్సిపాలిటీ రెండోవార్డు కౌన్సిలర్ పాలేటి నాగార్జున జన్మదిన వేడుకలను మంగళవారం పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు.వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కామిరెడ్డి రాజారెడ్డి, మున్సిపాలిటీ వైస్ చైర్మన్ జలదంకి వెంకటకృష్ణారెడ్డి పార్టీకార్యాలయం నందు కేక్ కటింగ్ చేసి, నాగార్జునకు శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో పట్టణ జేయస్సి కన్వీనర్ చదలవాడ కుమార్,కౌన్సిలర్లు చంద్రారెడ్డి,దారా రవి,అశోక్ , షబ్బీర్, పార్టీ యువ నాయకులు భరత్,సునీల్,మోహన్ పాల్గొన్నారు.

ఆశ వర్కర్స్ యూనియన్ సమావేశం

విశాలాంధ్ర - తిరుపతి : ఆశ వర్కర్స్ యూనియన్ చిత్తూరు జిల్లా నాలుగో మహాసభల సందర్భంగా రెండవ రోజు ఆశా వర్కర్స్ యూనియన్ అధ్యక్షురాలు ఎన్నుకోవడం గీత అధ్యక్షతన జరిగింది. సమావేశంలో కొన్ని తీర్మానాలు చేయడం జరిగింది, ఆశా కార్మికులకు కనీస వేతనం 26,000 ఇచ్చి ప్రభుత్వ ఉద్యోగుల గుర్తించాలని, వారాంతపు సెలవులు ఇవ్వాలని, పని భారం తగ్గించి ఉద్యోగ భద్రత కనిపించాలని,సచివాలయాలకు ఆశాలను బదిలీని ఆపాలని, ఈ మహాసభల సందర్భంగా తీర్మానించడం జరిగింది. అనంతరం నూతన కమిటీని జరిగింది,చిత్తూరు జిల్లా ఆశ వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షులుగా కోదండయ్య, జిల్లా అధ్యక్షులుగా గీత , జిల్లా ప్రధాన కార్యదర్శిగా చందా మరి, వర్కింగ్ ప్రెసిడెంట్ గా సుజాత, ఆర్గనైజింగ్ సెక్రటరీగా అరుణ, కోశాధికారిగా మాధవి, ఉపాధ్యక్షులుగా ఆరంజి సుకన్య ఉషారాణి, మమత, నాగేశ్వరి సహాయ కార్యదర్శులుగా సలీనా అమ్ములు పద్మజ రుక్మిణి రూప కమిటీ సభ్యులుగా పవిత్ర హంస పద్మజా సోకమ్మ జ్యోతి పార్వతి లోకేశ్వరి ముని లక్ష్మి మొత్తం 28 మందితో నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగింది

ఆకట్టుకున్న గజసంహార మూర్తి ,ధ్యానశివుడు

విశాలాంధ్ర - పుత్తూరు టౌన్ నగరి నియోజకవర్గం నగరి మున్సిపల్ పరిదిలో నున్న కీళ్ళపట్టుగ్రామంలో వెలసియున్న ఆరల్మిగు త్రిపుర సుందరి సమేత శ్రీ చంద్రమౌళీశ్వర స్వామి ఆలయ ఆవరణలో శివరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని విన్నుతరీతిలో ఈశ్వరుని ప్రతిమలు ఏర్పాటు చేయడం జరుగుతున్నది , అందులో బాగంగా ఈఏడాది కోనేరు లో నిర్మించిన 9అడుగుల గజసంహార మూర్తి, విగ్రహం చుట్టూ ధ్యాన శివుని ఆకారంలో నిర్మించిన 30 అడుగుల ఎత్తు ఉన్న అలయం పలువురిని ఆకర్షిస్తుంది. ఈవిగ్రహాలను భక్తుడైన గణేష్ బృందం 27రోజుల పాటు శ్రమించి తయారు చేశారు, 600శంఖులు , 1500 నల్లేరు ముక్కలు, 15 ఉమ్మెత కాయలు , 70 బిల్వకాయలు ,వినియోగించి ఈ విగ్రహలను తయారు చేశారు. శివరాత్రి ఉత్సవాలో ఈ ఏడాది ధ్యానశివుడు, గజసంహార మూర్తి విగ్రహాలు ప్రత్యేకంగా నిలుస్తాయని ఆలయ నిర్వహకులు సుబ్రమణ్యం స్వామి తెలిపారు.

1వ పట్టణ పోలీస్ స్టేషన్‌లో

పురాతన నాణెముల ప్రదర్శన

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : శ్రీకాళహస్తి పట్టణ 1వ పోలీస్ స్టేషన్ నందు పురాతన నాణెముల ప్రదర్శనను మంగళవారం నిర్వహించారు. పురాతన నాణెములు ప్రదర్సనకు ముఖ్య అతిధిగా డిఎస్పి విశ్వనాథ్ విచ్చేశారు. పట్టణంలోని పురాతన నాణెముల సేకరణకర్త విజయనగరం జయరామ్ చే విద్యార్థిని విద్యార్థుల విజ్ఞానం కొరకు 2000 సంవత్సరాలకు పూర్వం నుండి ఉన్న ఇండో గ్రీకులు, ఇండో సనానియన్ రాజులు, ఇక్ష్వాకులు, శాతవాహణులు, హిరణ్యక, గుప్తులు, మగధ, చోళులు, ఉజ్జయిని రాజులు, బ్రిటీష్ ఇండియా, నాణెములతో ప్రదర్సన ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం తిలకించి విద్యార్థిని, విద్యార్థులు హర్షం వ్యక్తం చేసారు, ఈ సందర్భంగా ఇంతటి విలువైన నాణెములతో ప్రదర్శన ఏర్పాటు చేసిన, విజయనగరం జయరామ్ ని పోలీసు బృందం వారు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో 2వ పట్టణ సిఐ భాస్కర్ నాయక్, పోలీసు బృందం, బాబు అగ్రహారం పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు క్రాంతి, సామాజిక వ్యక్తులు పాల్గొన్నారు.